Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక


MAHESH KUMAR KOVURY CELL:9695824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 117, పేజీలు - 08

సోమవారం, జూలై 17, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## కాంగ్రెస్ కాదు రేవంతే టార్గెట్



**- టీపీసీసీ చీఫ్‌పై బీఆర్ఎస్ భిన్నమైన వ్యూహం**

**బీఆర్ఎస్ పోరాడుతోంది కాంగ్రెస్ తోనా.? రేవంత్ రెడ్డితోనా.?**

**- కాంగ్రెస్ మంచిదే రేవంతే కరెక్ట్ కాదన్నట్లుగా వ్యాఖ్యలు**

**- బండి సంజయ్‌పైనా అదే వ్యూహం అమలు చేశారా.?**

**- ఇప్పుడు రేవంత్ నీ అదే విధంగా టార్గెట్ చేశారా.?**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ మంచిదే కానీ రేవంత్ రెడ్డి రాంగ్ చాయిస్ అన్నట్లుగా బీఆర్ఎస్ నేతలు ప్రకటనలు చేస్తూండటం కొత్త రాజకీయంగా ఉందని కాంగ్రెస్ పార్టీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. గాంధీభవన్‌లో గాడ్సేను తెచ్చి పెట్టారని పోకిరీ చేతిలో కాంగ్రెస్ ను పెట్టారని తరచూ కేటీఆర్ వ్యాఖ్యానిస్తూ ఉంటారు. తెలంగాణలో బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీ కన్నారేవంత్ రెడ్డినే ప్రమాదకరంగా భావిస్తున్నారు. ఆయన చేతిలో కాంగ్రెస్ అనే ఆయుధాన్ని తప్పిస్తే చాలన్న వ్యూహాన్ని అమలు చేస్తున్నట్లుగా అనుమానిస్తున్నారు.

**రేవంత్‌నే ప్రత్యర్థిగా భావిస్తున్న బీఆర్ఎస్**

తెలంగాణలో రేవంత్ రెడ్డిని మాత్రమే బీఆర్ఎస్ ప్రత్యర్థిగా అనుకుంటోంది. అందుకే ఆయనే టార్గెట్ గా రాజకీయం చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ కు ఆయనపై నమ్మకం తగ్గించేందుకు ప్రత్యేకమైన వ్యూహాలు రచిస్తోంది. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ఉచిత విద్యుత్ అంశంపై మాట్లాడిన అంశంపై చంద్రబాబు, టీడీపీకి లింక్ పెట్టడం వ్యూహాత్మకమేనని భావిస్తున్నారు. చంద్రబాబు, టీడీపీ ప్రస్తావన తీసుకు రావడం ద్వారా బీఆర్ఎస్ ఆశించిన రాజకీయ ప్రయోజనం కేవలం రేవంత్ రెడ్డిపై హైకమాండ్ విశ్వాసం తగ్గించడమేనంటున్నారు. గతంలో శశిథరూర్ విషయంలో కూడా కాంగ్రెస్ మంచిదే కానీ రేవంత్ కరెక్ట్ కాదన్నట్లుగా నేరుగా రాహుల్ గాంధీని ట్యాగ్ చేసి ట్వీట్లు చేశారు కేటీఆర్.

**రేవంత్‌పై కాంగ్రెస్ హైకమాండ్ కు నమ్మకం తగ్గేలా చేస్తున్నారా.?**

కాంగ్రెస్ అగ్రనేతలు ఎప్పుడు హైదరాబాద్ లేదా తెలంగాణ పర్యటనకు వచ్చిన రేవంత్ రెడ్డి సరైనచాయిస్ కాదని చెప్పేందుకే కేటీఆర్ ప్రయత్నిస్తూ ఉంటారు. ప్రియాంకా గాంధీ యువ సంఘర్షణ సభలో పాల్గొనేందుకు హైదరాబాద్ వస్తున్న సమయంలో కేటీఆర్ మరోసారి అదే

6లో ▶

## ఢిల్లీ ఆర్డినెన్స్‌ను వ్యతిరేకించిన కాంగ్రెస్



**- ఆప్ పోరాటానికి మద్దతు**

**- విపక్ష భేటీకి కేజ్రీవాల్ హాజరు.?**

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) నేడు బెంగళూరులో ప్రతిపక్ష పార్టీల నేతలు ఐక్యత కోసం భేటీ కావాల్సి ఉన్నది. అయితే పాట్నా భేటీలోనే ఆప్ ఢిల్లీ ఆర్డినెన్స్ అంశాన్ని బలంగా ప్రస్తావించింది. కాంగ్రెస్ కూడా ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా తమ పోరాటానికి మద్దతు తెలిపితేనే ఐక్యత కూటమి సమావేశంలో పాల్గొనడానికి వస్తామని, లేదంటే విపక్ష కూటమిపై పునరాలోచిస్తామని స్పష్టం చేసింది. తాజాగా, రెండో సమావేశం బెంగళూరులో నేడు జరగనుంది. కానీ, ఆర్డినెన్స్‌ను వ్యతిరేకిస్తూ ఆప్ పోరాటానికి మద్దతు తెలుపుతామని కాంగ్రెస్ నుంచి ఇప్పటి వరకు స్పష్టమైన సమాధానం రాలేదు. కానీ, తాజాగా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కేసీ వేణుగోపాల్ ఈ చర్చకు తెర దించారు. తాము ఆప్ పోరాటానికి మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. 'నేటి సమావేశంలో

6లో ▶

## 'సురక్ష' ప్రజల పాలిట శని

**- పేర్ని నాని తేల్చేశారన్న నారా లోకేష్**

**- కందుకూరు నియోజకవర్గంలో లోకేశ్ యువగళం**

**- వలేటివారిపాలెంలో భారీ బహిరంగ సభ**

**- జగన్ ప్రతి స్కీం వెనుక స్కాం ఉంటుందన్న లోకేశ్**

**- గజదొంగ జగన్ ఇప్పుడు డేటా దొంగ అవతారం ఎత్తాడని విమర్శలు**

**- ఉమ్మడి ప్రకాశం జిల్లాను గుండెల్లో పెట్టుకుంటామని వెల్లడి**



కందుకూరు (ప్రశ్న న్యూస్) ఉమ్మడి ప్రకాశం జిల్లా కందుకూరు నియోజకవర్గంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పాదయాత్ర కొనసాగుతోంది. వలేటివారిపాలెంలో సాయంత్రం నిర్వహించిన భారీ బహిరంగ సభకు జనం పోటెత్తారు. ఈ సభలో లోకేశ్ ఉత్సాహపూరితంగా ప్రసంగించారు. కందుకూరు కదం తొక్కిందని సంతోషం వ్యక్తం చేశారు. రాజుల రాజధాని ఈ స్కందపురి. జనార్దనస్వామి ఆలయం, స్కంధపురి సోమేశ్వర ఆలయం, శ్రీ మాల్యాద్రి నరసింహ స్వామి ఆలయం ఉన్న పుణ్య భూమి కందుకూరు అని అభివర్ణించారు. కందుకూరు నియోజకవర్గంలోని ఉలవపాడు మామిడి ప్రపంచం మొత్తం ఫేమస్ అని తెలిపారు. ఎంతో ఘన చరిత్ర ఉన్న కందుకూరు నేలపై పాదయాత్ర చెయ్యడం తన అదృష్టం అని పేర్కొన్నారు.

6లో ▶

## బోనమెత్తిన భాగ్యనగరం

**ఘనంగా లాల్ దర్వాజా బోనాలు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** నగరంలో ఆదివారం బోనాలు ఘనంగా జరిగాయి. ప్రముఖ ఆలయాల్లో అమ్మవార్లకు భక్తులు బోనాలు సమర్పించారు. ఆషాఢమాసం చివరివారం నిర్వహించే బోనాలతో పాతబస్తీ లాల్‌దర్వాజ సింహవాహిని ఆలయం భక్తులతో కిటకిటలాడింది. వందేళ్లకుపైగా చరిత్ర కలిగిన సింహవాహిని మహంకాళి అమ్మవారి ఆలయానికి తెల్లవారుజాము నుంచే భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. డప్పు చప్పుళ్లు, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో నగరం పులకించిపోయింది. కాగా, ప్రభుత్వం తరపున మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, ఇంద్రకరణ్ రెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. పెద్ద ఎత్తున తరలివస్తున్న భక్తులతోపాటు ప్రముఖులు, రాజకీయ నాయకులు, తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆలయాన్ని సందర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.తెలంగాణ ప్రభుత్వం బోనాలకు ప్రత్యేక నిధులు

6లో ▶

## ప్రతి కార్యకర్త సహకారం వల్లే పార్టీ బలోపేతం సాధ్యం

**- బీజేపీ నేతల సమావేశంలో పురంధేశ్వరి**



అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీలో ప్రజా వ్యతిరేక ప్రభుత్వం పాలిస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. మద్యం డిస్టిలరీస్ అన్నీ అధికార పార్టీ పెద్దల సన్నిహితులకే ఇచ్చారని విమర్శించారు. పార్టీని బలోపేతం చేయడం తన ఒక్కరి వల్లే సాధ్యం కాదని చెప్పుకొచ్చారు. ప్రతి కార్యకర్త తనకు సహకారం అందించినప్పుడే పార్టీ బలోపేతం సాధ్యం అవుతుందన్నారు. క్షేత్ర స్థాయిలో పార్టీని ప్రజలకు చేరువ చేసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బీజేపీ నేతల సమావేశంలో పురంధేశ్వరి కీలక వ్యాఖ్యలు చేసారు. 2014 తర్వాత పార్టీని బలోపేతం చేసుకునేందుకు ఒంటరిగా వెళ్లాలని చాలా మంది సూచించారని, అయితే పార్టీని బలోపేతం చేసుకునే దిశగా ముందు కసరత్తు చేయాలని అధినాయకత్వం సూచించిందన్నారు. పార్టీని బలోపేతం చేయడంతో పాటు..

6లో ▶

## పిచ్చోడి చేతిలో రాయిలా కాంగ్రెస్

**- చంద్రబాబుకు రేవంత్ అసలైన వారసుడు**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఉచిత విద్యుత్‌పై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్న సంగతి తెలిసిందే. దీనిపై బీఆర్ఎస్ నేతలు ఘాటుగా బదులిస్తున్నారు. అంతేకాదు ఇప్పటికే రెండ్రోజుల పాటు బీఆర్ఎస్ నేతలు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు. తాజాగా కాంగ్రెస్‌పై మండిపడ్డారు మంత్రి హరీశ్ రావు. ఆదివారం హరీశ్ రావు సమక్షంలో

6లో ▶



## బోనాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానం పంపలేదు

**- తెలంగాణ ప్రజలకు బోనాలు శుభాకాంక్షలు తెలియజేసిన తమిళిసై**

**- రాజ్ భవన్ మహిళలు బోనాలకు ఆహ్వానించారని వెల్లడి**

**- నల్లపోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించిన గవర్నర్**

హైదరాబాద్ (ప్రశ్నన్యూస్) తెలంగాణ ప్రభుత్వానికి, గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ కు మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా పరిస్థితులు ఉన్నాయి. ఇదివరకే రాష్ట్ర నూతన సచివాలయం ప్రారంభానికి, సమ్మక్క సారక్క జాతర సహా పలు వేడుకలకు గవర్నర్ తమిళిసైని రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానించలేదని తెలిసిందే. తాజాగా జరిగిన బోనాల పండుగకు కూడా తనకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆహ్వానం అందలేదని గవర్నర్ తమిళిసై తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పండుగ అయిన బోనాలను ఘనంగా నిర్వహిస్తోంది. కానీ పాతబస్తీలోని లాల్‌దర్వాజా బోనాలకు సైతం తనకు ఆహ్వానం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దాంతో రాజ్‌భవన్‌లో నల్లపోచమ్మ అమ్మవారి ఆలయంలో బోనాల వేడుకలు నిర్వహించినట్లు

6లో ▶



## వేగం పెంచిన పవన్ కళ్యాణ్

**- 3 నియోజకవర్గాలకు ఇంఛార్జుల నియామకం**

**- టాలీవుడ్ నిర్మాతకు కీలక పదవి**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో ఎన్నికలకు మరో ఏడాది కూడా సమయం లేదు. ప్రధాన పార్టీలన్నీ సీట్ల సర్దుబాటు మొదలుపెట్టాయి. మరోవైపు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వేగం పెంచారు. ఇప్పటికే వారాహి విజయయాత్ర తొలి విడత పూర్తి చేశారు. ప్రస్తుతం రెండో విడత విడత

6లో ▶

## ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు ఐఎండీ వర్ష సూచన

**- ఈ నెల 20 వరకు వర్షాలు - ఏపీ, తెలంగాణల్లో అక్కక్కడ భారీ వర్షాలు**

**- పలు చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వానలు**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) వాయవ్య బంగాళాఖాతంపై ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని, ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్, ఝార?ండ్ లపై అల్పపీడన ప్రాంతం ఏర్పడిందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది. అదే సమయంలో నైరుతి రుతుపవన ద్రోణి సాధారణ స్థితిలో కొనసాగుతోందని తెలిపింది. ఈ నెల 18 నాటికి వాయవ్య బంగాళాఖాతంపై మరో ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని వివరించింది. ఈ నేపథ్యంలో, తెలుగు రాష్ట్రాలకు ఐఎండీ వర్ష సూచన చేసింది. జులై 17 నుంచి 20 వరకు- తెలంగాణలో అక్కడక్కడ భారీ వర్షాలు. జులై 18 నుంచి 20 వరకు- కోస్తాంధ్ర జిల్లాల్లో అక్కడక్కడ

6లో ▶

## అమ్మవారికి బోనాలను సమర్పించిన
# శ్రీరాం సత్యనారాయణ




నాచారం (ప్రశ్న న్యూస్) బోనాల పండుగ సందర్భంగా నాచారం డివిజన్ పరిధిలోని అమ్మవారి ఆలయానికి బోనాలు సమర్పించిన టిఆర్ఎస్ నాయకుడు శ్రీరాం సత్యనారాయణ ఆయన కుటుంబ సభ్యులు.

## ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి: మాజీ మంత్రి కృష్ణ యాదవ్



**అంబర్ పేట (ప్రశ్న న్యూస్)** ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా అంబర్ పేట్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో గల అమ్మవారి దేవాలయాలను సందర్శించిన మాజీ మంత్రి కృష్ణ యాదవ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజక ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారి ఆశీర్వాదం అందరిపై ఉండాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ యాదవ్ యువసేన నాయకులు దడిగే జగన్, మజార్ అలీ, శ్రావణ్, అఖిలేష్ యాదవ్ , వీరు, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గ ప్రజల సమస్యలను తీర్చడంలో ముందుంటా: గడ్డం సాయికిరణ్



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా టి ఆర్ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గడ్డం సాయి కిరణ్ కుటుంబ సమేతంగా హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ లోని నల్ల పోచమ్మ దేవాలయంలో బోనాలను అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గడ్డం సాయికిరణ్ మాట్లాడుతూ తెలంగాణ లో అత్యంత వైభవంగా కనుల పండగ జరుపుకునే బోనాల పండుగను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని తమ ప్రాంతంలో ఎలాంటి అంటూ వ్యాధులు ప్రబలకుండా అమ్మవారికి బోనాలు సమర్పించుకుని అమ్మవారి ఆశీస్సులు తీసుకుంటారని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నానని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదం ఉండాలని ప్రజా సమస్యలు తీర్చడంలో ముందుంటానని అమ్మవారి ఆశీర్వాదం ఎల్లవేళలా అందరిపై ఉండాలని కోరుకున్నారని ఈ సందర్భంగా తెలిపారు.

## ఆటల్లో గెలుపు ఓటములు సహజం

**– మాజీ మేయర్ బొంతు రామ్మోహన్**

**– ముగిసిన బి ఎల్ ఆర్ ఫుడ్ బాల్ టోర్నమెంట్**



**కాప్రా (ప్రశ్న న్యూస్)** ఆటల్లో గెలుపు ఓటములు సహజం అని మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ అన్నారు. మల్లాపూర్ హెచ్ బి పెట్రోల్ బంక్ వద్ద బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న బి ఎల్ ఆర్ ఫుట్బాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి మాజీ మేయర్ ముఖ్య అతిథిగా హాజరై గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. యువత కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టిన రంగారెడ్డి జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు భారాస రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి,శాంతి సాయి జేన్ శేకర్, ప్రభుదాస్, బన్నాల ప్రవీణ్, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, కాటర్ల భాస్కర్, జంపాల్ రెడ్డి, ఆర్గనైజర్స్ శరిక్ షరీఫ్,అబ్దుల్ జునైద్ తదితరులు పాల్గొన్నారు.

# కడసారి వీడ్కోలు..

## ముగిసిన వడ్లకొండ రాకేష్, చంద్రగౌడ్ అంత్యక్రియలు



**హన్మకొండ (ప్రశ్న న్యూస్)** జనగామ జిల్లా కోమల్ల జాతీయ రహదారిపై శనివారం తెల్లారుజామున రోడ్డు ప్రమాదంలో మరణించిన వడ్లకొండ రాకేష్ చంద్ర గౌడ్ అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య ముగిశాయి. రాకేష్ ను చివరిసారిగా చూసేందుకు కాలనీవాసులు – స్నేహితులు – బంధువులు – తరలివచ్చారు. రాకేష్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని భార్య నందిని సొంత అన్న వడ్లకొండ రాజకుమార్ ఆస్ట్రేలియా, నాన్న నరేందర్, అమ్మ రమాదేవి, తమ్ముడు రాజేందర్, చెల్లెలు రమ్య,నాన్నమ్మలు, తాతయ్యలు,బాబాయ్ లు చెన్నమ్మలు కుటుంబ సభ్యులు బంధువులు కన్నీరుమున్నీరయ్యారు ఈ కార్యక్రమం లో జై భీమ్ సంస్థల ఫౌండర్%డ%చైర్మన్ బరిగెల శివ మాజీ ఎమ్మెల్యే వరంగల్ బీజేపీ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, బీజేపీ హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మబీజేపీ సీనియర్ నాయకులు రాకేష్ రెడ్డి, పోలీస్ అధికారులు, కాలనీ వాసులు, వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజ్ ఫ్రెండ్స్, తదితరులు పాలొగొన్నారు.

## రైతు సమావేశాల్లో
## బిఆరెస్ నాయకులను నిలదీయండి

**– రైతులకిచ్చిన హామీలు అమలు చేయాలి**

**– బీజేపీ నాయకురాలు ఎం.రాజేశ్వరి**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సోమవారం నుండి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన పది రోజుల పాటు జరుగనున్న రైతు సమావేశాల్లో రాష్ట్ర మంత్రులను, శాసనసభ్యులను బిఆరెస్ నాయకులను రైతులు ఎక్కడికక్కడ నిలదీయాలని బీజేపీ ఓబీసీ మోర్చా ఎంబీసీ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి పిలుపునిచ్చారు. మెట్టుగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత తొమ్మిదేళ్ల బిఆరెస్ పాలనలో ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులకిచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం అయ్యారని కేవలం రైతుబందు, రైతు బీమా పేరుతో గత ప్రభుత్వాలు ఇచ్చిన రాయితీలు అన్ని ఎత్తివేశారని దీనితో రైతులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ రెండవసారి అధికారంలోకి వచ్చేముందు తెలంగాణా రైతాంగానికి ఏకకాలంలో లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తానని ఇంతవరకు చేయలేదని దీనివల్ల 36 లక్షల మంది రైతులు బ్యాంకులకు డిఫాల్టర్లుగా మారారని వారికి బ్యాంకులో అప్పు పుట్టక అధిక వడ్డీకి వడ్డీ వ్యాపారుల దగ్గర అప్పు తీసుకొని అతివృష్టి, అనావృష్టి వల్ల పంటలు నష్టపోయి చేసిన అప్పులు చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని కౌలు రైతులను రైతుబందు పథకంలో చేర్చకపోవడం వల్ల హలం పట్టి పొలం దున్ని పంట తీసిన రైతు నష్టపోతున్నారని అన్నారు. 2018 ఎన్నికల ముందు తెలంగాణా రైతాంగానికి అవసరమైన 26 లక్షల టన్నుల రసాయన ఎరువులు ఉచితంగా పంపిణీ చేస్తామని చెప్పి గద్దెనెక్కిన ముఖ్యమంత్రి ఇంతవరకు ఇచ్చిన హామీని నెరవేర్చలేదన్నారు. అంతేకాకుండా గత సంవత్సరం ఖరీఫ్, రబి సీజన్లో అతివృష్టికి అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు పదివేల పంట నష్టపరిహారం ప్రకటించి ఇంతవరకు చిల్లిగవ్వకూడా ఇవ్వలేదని కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీడీఅరెఫ్ నిధులు 3000 కోట్లను దారి మల్లించి రైతులకు తెడ్డు చూపారని అన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట అకాల వర్షాల వల్ల రంగు మారితే కొనుగోలు చేయకుండా రైతులను ముప్పుతిప్పలు పెట్టారని తరుగు తాలు పేరిట క్వింటాలుకు 5 నుంచి 10 కిలోలు మిల్లర్లు రైతులను దోచుకుంటుంటే ఏ ఒక్క మంత్రి ఎందుకు స్పందించలేదని దోచుకున్న దానిలో మంత్రుల వాటా ఎంతనో రేపటి నుండి బిఆరెస్ పార్టీ పది రోజుల పాటు నిర్వహించే రైతు సమావేశాల్లో రైతు వేదికల వద్ద నిలదీయాలని అన్నారు. ధరణి పోర్టల్ వల్ల నష్టపోయిన రైతుల సమస్యలు సర్వే నంబర్లు , పేర్ల సవరణ మొదలగు వాటిని సరి చేయాలని కోరారు. అంతేకాకుండ రెండవ విడత సాధాబైనామాల క్రమభద్దీకరణలో దరఖాస్తు చేసుకున్న 9.24 లక్షల దరఖాస్తులకు వెంటనే పరిష్కారం చూపి వారికి రైతుబంధు, రైతుబీమా అందేట్టు చూడాలని ప్రతి నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు సాగునీరు ఎందుకు అందివ్వలేదో బిఆరెస్ నాయకులను నిలదీయాలని రైతులను కోరారు

## ప్రకృతి శక్తి ఆరాధనే బోనాల పండుగ



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** ప్రకృతి శక్తి ఆరాధనే బోనాల పండుగ అని బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు భారాస రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బోనాల పండుగ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లలో జరిగిన బోనాల పండుగ వేడుకల్లో పాల్గొన్న ఆయన రామంతపూర్ లోని కట్ట మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకుని నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సృష్టి అంతా అమ్మవారిమయమే అని ప్రకృతి స్వరూపిణి అయిన ఆ పరమాత్మికను కొలడానికి అనేక మార్గాలు వున్నాయని అందులో బోనాలు ఒకటి అని ఇది ప్రత్యేకించి తెలంగాణాలో అసంఖ్యాక ప్రజలు జరుపుకునే ఆనందోత్సాహాల సంరంభం అని అన్నారు. ఈ కార్యక్రమం లో బండారు వెంకట్ రావు, అర్జున్, వెంకట్ రెడ్డి,బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నరేశ్, సూరం శంకర్,మున్న తదితరులు పాల్గొన్నారు.

## చక్రిపురం మహంకాళి ఆలయంలో ఘనంగా బోనాలు



కాప్రా (ప్రశ్న న్యూస్)మేడ్చల్ జిల్లాఉప్పల్ నియోజకవర్గం చర్లపల్లి డివిజన్ చక్రిపురంలోని మహంకాళి అమ్మవారి ఆలయంలో బోనాలపండుగను ఘనంగా నిర్వహించారు నిర్వాహకులు. అమ్మవారిని దర్శించుకునే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మెన్ దిరావత్ శంకర్ నాయక్ తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా కుషాయిగూడ ట్రాఫిక్ పోలీసులు తగు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ రవీందర్,ఎస్ఐ మల్లేష్,ఏఆర్ఎస్ఐ అయూబ్ మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ధనలక్ష్మి ఆలయంలో భోనాల సందడి






సుల్తాన్ బజార్ (ప్రశ్న న్యూస్) సుల్తాన్ బజార్ ప్రాంతంలోని కృపారాంబాగ్ లో ఆషాడ భోనాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి, మైసమ్మ అమ్మవార్లకు తొట్టెలు భోనాలను ఉరేగింపుగా వెళ్లి సమర్పించారు సమర్పించారు. ఈ సందర్భంగా శాంత్ కుమార్ సావంత్ మాట్లాడుతు భోనం అంటే భోజనం ఆహారం అని విస్తారంగా వర్షాలు కురిపించి పంటలు విరివిగా పడేలా కరుణించి ఇంటిల్లిపాది కడుపు నిండేలా చూడాలని గ్రామ దేవతలకు కృతజ్ఞతగా భోజనం పెట్టడమే భోనమని వివరించారు. అలాగే మన శరీరం భోనం కుండకు ప్రతీక అని కుండలో అమ్మకు సమర్పించే అన్నం జీవశక్తికి సంకేతమం కాగా కుండపై వెలిగే అఖండ దీపం ఆత్మజ్యోతి, ఈ ఆత్మజ్యోతిని పరంజ్యోతితో మమేకం చేయాలన్నదే భోనాల పండగ అంతరార్థమని భోనాల పండగ ప్రాశస్త్యాన్ని వివరించారు. ఈ భోనాల సంభరాలలో అంజనేయులు, దినేష్, శివ, సందీప్,(రాజు) జి.వినాయక్, శుభమ్ కపూర్, అమర్, అరుణ్, అంబాదాస్, తదితరులు పాల్గోన్నారు.

## బీసీ సమాజానికి సామాజిక స్వతంత్రం రాలేదు



నిజామాబాద్(ప్రశ్న న్యూస్)తెలంగాణ యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ దేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయినా ఇంకా బీసీ సమాజానికి సామాజిక స్వతంత్రం రాలేదు ఎందుకంటే కుల గణన చేయడం లేదు ఎప్పుడన్నా ఆ జాతి అభివృద్ధి చెందాలన్నా ప్రజల అభివృద్ధి చెందాలన్నా ఆ ప్రజల యొక్క స్థితిగతులు తెలుసుకుంటేనే వాళ్లకు ఏం చేస్తే అభివృద్ధి చెందుతారని తెలుస్తుంది ఈ జనగణ చేయడం వల్ల ఇటువంటి విషయాలు తెలియడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకోవడం లేదు కాబట్టి బీసీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఇంకా వెనుకకు నెట్టి వేయడం జరుగుతుంది ఎందుకంటే సరైన అవకాశాలు,సరైన న్యాయం జరగడం లేదు బీసీ జన గణన అన్నిటికి మూలం ఇదే బిసి ప్రజలు కోరుకునేది డిక్లరేషన్లు రిజర్వేషన్లు కాదు అసలు మేమెంత మందిమి మాకెంత అనేది ఈ జనగణన వల్లనే తెలుస్తుంది కొన్ని పార్టీలు దేశంలో గరీబ్ అటావో సబ్కా సాత్ సబ్కా వికాస్ సంపన్న వర్గాలని పేరుతో కేవలం మాటలకు పరిమితం చేస్తూ ఈ బీసీ జాతికి అన్యాయం చేస్తున్నాయి కాబట్టి బీసీ గణన చెసి మేమెంతమంది మాకెంత ఖర్చు చేశారు చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## లలితనగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ




ఎల్ బి నగర్ (ప్రశ్న న్యూస్) ఎల్బీనగర్ నియోజకవర్గలోని గడ్డి అన్నారం డివిజన్,లలితనగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. లలితనగర్ కాలనీలోని సత్యనారయణ స్వామి దేవాలయములో ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల కమిటీ అధికారులుగా వీరేశం, చెన్నకృష్ణ, వసంత మనోహర్ నిర్వహించారు. కాలనీ వాసులందరితో సంప్రదించి కాలనీ ప్రెసిడెంట్ గా మార్గం రమేష్, వైస్ ప్రెసిడెంట్ గా వసంత మనోహర్, గోవర్ధన్ ప్రధాన కార్యదర్శి గా వక్కలంక శ్రీనివాస్ రావు, సంయుక్త కార్యదర్శి ఎస్.ఆర్. శ్రీనివాస్, కోశాధికారిగా నరసింహమూర్తి, కార్యనిర్వహక కార్యదర్శి ఎమ్. సత్యనారాయణ,సలహాదారులు సురిసెట్టీ వీరేశం, ముచ్చర్ల చెన్నకృష్ణ, ఎమ్.వి. రామారావు లనీ కాలనీ వాసులు ఏకగ్రీవంగా ఎన్నుకోడం జరిగినది. లలితనగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఏకగ్రీవంగా తమను ఎన్నుకుందుకు కాలనీ వాసులకు నూతన కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## మీర్ పేట్ కార్పొరేషన్ కు నిధులు మంజూరు



మహేశ్వరం (ప్రశ్న న్యూస్) మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని పెద్ద చెరువు వద్ద లైటింగ్ ఏర్పాటుకు ఒక కోటి 25 లక్షల రూపాయలు,స్పోర్ట్స్ కాంప్లెక్స్ వద్ద ఒక కోటి 15 లక్షలతో లైటింగ్ ఏర్పాటుకు నిధులు మంజూరు అయ్యాయాని మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో మున్సిపల్,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్ కృషితో మహేశ్వరం నియోజకవర్గంలోని రెండు మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నాం అన్నారు. ఇటీవలే ఈ నాలుగు పట్టణాలకు 150 కోట్ల నిధులను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేకంగా విడుదల చేసారని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు ఈ నిధులు ఖర్చు చేస్తున్నట్లు,గతంలో ఎన్నాడులేనివిధంగా పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కి మంత్రి నియోజకవర్గ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు.

## సంపాదకీయం

# పట్టనట్టుండే రచయిత

ఆధునిక కాలంలో దాదాపు ఒక సన్యాసిగా బతికిన సుప్రసిద్ధ 'ఫ్రెంచ్' రచయిత మిలన్ కుందేరా జూలై 11న తన 94వ ఏట కన్నుమూశారు. ఒక దశ తర్వాత ఇంటర్వ్యూలు ఇవ్వడానికి నిరాకరించి, అధికారిక జీవిత చరిత్రలు రాయడానికి ఒప్పుకోక, జనానికి దూరంగా, తన గురించి వీలైనంత తక్కువ తెలిసేలా మసలుకున్నారు.

రాతలోకి వచ్చినది మాత్రమే జీవితంబీ రచయిత వ్యక్తిగత జీవితం గురించిన కుతూహలం రచనల సమగ్రతను దెబ్బకొడుతుందనేది ఆయన భావన. కమ్యూనిస్టు రచయితగా మొదలైన కుందేరా, అనంతర కాలంలో ఆ భావజాలంతో పాటు తన మాతృదేశం చెకొస్లొవేకియాకూ, దాని పౌరసత్వానికీ, చివరకు తన మాతృభాష 'చెక్'కూ దూరం కావాల్సి వచ్చింది. మొదట్లో చెక్ భాషలోనే రాసినప్పటికీ, మలి దశలో ఫ్రెంచ్‌లోనే రాయడానికి నిర్ణయించుకున్నారు. తనను ఫ్రెంచ్ రచయితగానే చూడాలనీ, తన రచనలను ఫ్రెంచ్ భాషవిగానే పరిగణించాలనీ కోరారు.

1929 ఏప్రిల్ 1న జన్మించిన మిలన్ కుందేరా యవ్వనోత్సాహంలో కమ్యూనిస్టు విప్లవాన్ని సమర్థించినవాడే. సోషలిస్టు రష్యాకు జైకొట్టినవాడే. 24వ యేట మొదటి సంపుటి సహా, విప్లవ సమర్థనగా మూడు కవితా సంపుటాలను వెలువరించినవాడే. విమర్శక గొంతులను నిరసిస్తూ, ఇంకా ఎవరినీ లోపలేసి తాళాలు వేయడం లేదు కదా అని వాదించినవాడే. కానీ పై అధికారిని విమర్శించినందుకు ఒకసారీ, పార్టీలో సంస్కరణలు జరగాలని కోరినందుకు మరోసారీ పార్టీ నుంచి బహిష్కరణకు గురయ్యారు. దీనివల్ల తనకు విముక్తి లభించిన భావన కలిగిందని తర్వాత చెప్పారాయన.

రాయాలనుకుంటున్న థీమ్స్ మీద పెట్టుకున్న మానసిక నిరోధం తొలగినట్టయి రచయితగా మరింత స్వేచ్ఛను పొందారు. ఆయన తొలి నవల 'ద జోక్'(1967)లో వినోదానికి అనుమతి లేని సంతోషంలో ఉంటారు మనుషులు. ప్రేయసికి రాసిన లేఖలోని ఒక సరదా వాక్యాన్ని (ఆశావాదం అనేది మానవాళి నల్లమందు) కూడా ఓ త్రిసభ్య కమిటీ విచారిస్తుంది. ఈ కారణంగా కథానాయకుడిని పార్టీ నుంచి బహిష్కరించే ఓటింగుకు ఆఖరికి కర్తవ్యోన్ముఖురాలైన అతడి ప్రేయసీ చెయ్యెత్తి సమ్మతిస్తుంది.

పార్టీ నుంచి బహిష్కరణ వల్ల కుందేరా తన ప్రొఫెసర్ ఉద్యోగం పోగొట్టుకుని, పియానో వాయించే తండ్రి వారసత్వంగా వచ్చిన సంగీతాన్ని పాఠాలుగా చెబుతూ, దినసరి కూలీగా పనిచేస్తూ, మారుపేరుతో పత్రికలకు జాతక ఫలాలు రాస్తూ బతకాల్సి వచ్చింది. ఆయన ఫోన్ ను ట్యాప్ చేశారు. రచనలను నిషేధించారు. ఒక దశలో సీక్రెట్ పోలీసులు రాతప్రతుల కోసం ఆయన గదిని గాలించారు.

అప్పుడే పూర్తయివున్న 'లైఫ్ ఈజ్ ఎల్స్‌వేర్'(1973) నవల రాతప్రతిని దాని పేరుకు తగినట్టుగానే స్నేహితుల సాయంతో అప్పటికే ఫ్రాన్స్కు తరలించారు. ఆ తర్వాత రెండేళ్లకు ఆయన ఫ్రాన్స్కు వెళ్లిపోయారు.

1979లో చెక్ పౌరసత్వం రద్దయింది. 1981లో ఫ్రాన్స్ పౌరసత్వం పొందారు. (నలభై ఏళ్ల తర్వాత, 2019లో మాత్రమే చెక్ పౌరసత్వాన్ని పునరుద్ధరించారు. గొప్ప చెక్ రచయిత పునరాగమనానికి ప్రతీకగా చూస్తున్నామని చెబుతూ, ఆ చర్యను గొప్ప గౌరవంగా అభివర్ణించింది ప్రభుత్వం.)

స్టాలినిస్టు కాని మనిషిని నేను సులభంగా గుర్తించగలిగేవాడినిబీ ఆయన నవ్వే విధానం నేను భయపడాల్సిన మనిషి కాదని చెప్పేది, అన్నారు కుందేరా. ఆయనకు అత్యంత ప్రసిద్ధి తెచ్చిపెట్టిన నవల 'ది అన్ బేరబుల్ లైట్‌నెస్ ఆఫ్ బీయింగ్' (1984)లో కథానాయిక తమ కుక్కపిల్లను ఒడిలోకి తీసుకుని జోకొడుతూ, 'భయపడకు, భయపడకు, భయపడకు' అని దాన్ని ఊరడిస్తుంది.

'ద బుక్ ఆఫ్ లాఫ్టర్ అండ్ ఫర్‌గెటింగ్'(1979)లోని 'అధికారానికి వ్యతిరేకంగా మనిషి చేసే పోరాటం, మరపునకు వ్యతిరేకంగా జ్ఞాపకం చేసే పోరాటం' అనే వాక్యం చదివినప్పటినుంచీ తనతో ఉండిపోయిందనీ, ప్రపంచంలోని ఘటనల పట్ల తన అవగాహనను ప్రజ్వరిల్లజేసిందనీ చెబుతారు సల్మాన్ రష్దీ.

తన రచనా గదిలోని ఒక గోడకు తండ్రి ఫొటోనూ, తన అభిమాన సంగీత కారుడు లియోస్ యానాచెక్ ఫొటోనూ పక్కపక్కనే పెట్టుకున్న కుందేరా, నవల మాత్రమే సాధించేది సాధిస్తూనే అది ఒక మ్యూజికల్ నోట్‌లా ఉండాలనీ, నవలలోని అందరి కథనాలూ ఏకసూత్రతతో లయబద్ధంగా అమరాలనీ అంటారు. ఒక కామా కూడా ఉండాల్సిన చోట లేకపోతే నచ్చని పర్ఫెక్షనిస్టు ఆయన.

చిత్రంగా ఆయన మొదటి నవల జోక్ ఆంగ్లంలో వచ్చినప్పుడు, తన నియంత్రణలో లేని అనువాదం కారణంగా అధ్యాయాలు తారుమారయ్యాయి.

దీనివల్ల 'ఐరనీ' కాస్తా 'సెటైర్' అయ్యింది. 1992లో మాత్రమే ఆయనకు సంతృప్తి కలిగించే అనువాదం వచ్చింది. ఆంగ్లభాషలో ఇది ఐదో వెర్షన్ అని ఆయనే ముందుమాట రాస్తూ నవ్వుకున్నారు. అయితే నవలల పేర్ల విషయంలో మాత్రం ఆయనకు పట్టింపు లేదు. ఒక నవల పేరును ఇంకో నవలకు పెట్టినా సరిగ్గా సరిపోతుందంటారు.

# పూలను వండుదాం..





క్యాలీ ఫ్లవర్ పువ్వులు వెన్నముద్దల్లా ఉంటాయి. సరిగ్గా వండితే గొంతులోకి రుచిగా జారుతాయి. తెలుగువారి వంట గదుల్లోకి లేటుగా వచ్చినా లేటెస్ట్ రెసిపీతో ఎప్పటికప్పుడు తన రుచిని చాటుకుంటూనే ఉంది ఈ పువ్వు. ఫైబర్ ఎక్కువగా ఉండే క్యాలీ ఫ్లెవర్ ఆరోగ్య ప్రియుల పట్టికలో మొదటి వరుసలో ఉండాలి. ఈ ఫ్లవర్ ఫ్లేవర్స్‌ని ఎంజాయ్ చేయండి.



**పాప్‌కార్న్ క్యాలీఫ్లవర్ :** కావలసినవి: పంచదార– 4 టీ స్పూన్లుబీ ఉప్పు – టీ స్పూనుబీ కారం – టీ స్పూనుబీ పసుపు – టీ స్పూనుబీ ఉల్లి పొడి – అర టీ స్పూనుబీ వెల్లుల్లి పొడి – అర టీ స్పూనుబీ క్యాలీఫ్లవర్ – చిన్న పువ్వుబీ కుకింగ్ స్ప్రే – తగినంతబీ (ఇందులో పదార్థాలు సూపర్ మార్కెట్లలో కాని బేకరీలలో కాని





దొరుకుతాయి).

**తయారీ:**ముందుగా అవెన్‌ను 400 డిగ్రీల ఫారెన్‌హీట్ దగ్గర వేడి చేసుకోవాలి బేకింగ్ షీట్ మీద అల్యూమినియం ఫాయిల్ వేయాలి ఒక పాత్రలో పంచదార, ఉప్పు, కారం, పసుపు, ఉల్లి పొడి, వెల్లుల్లి పొడి వేసి బాగా కలపాలి క్యాలీఫ్లవర్‌ను చిన్న చిన్న ముక్కలుగా తరిగి వేడి నీళ్లలో శుభ్రంగా కడిగి తడిపోయే వరకు నీడలో ఆరబెట్టాలి బేకింగ్ షీట్ మీద క్యాలీ ఫ్లవర్ తరుగు పల్చగా పరవాలి కుకింగ్ స్ప్రేను అన్నిటి మీద తేలికగా స్ప్రే చేయాలి కలిపి ఉంచుకున్న మసాలాను వీటి మీద చల్లాలి సుమారు 30 నిమిషాలు అవెన్‌లో ఉంచి తీసి వేడివేడిగా అందించాలి.





**ఆలూ గోబీ :** కావలసినవి: నూనె – టేబుల్ స్పూనుబీ జీలకర్ర – టీ స్పూనుబీ వెల్లుల్లి రేకలు – 4బీ అల్లం తురుము – టీ స్పూనుబీ బంగాళ దుంపలు –2 (ఉడికించి తొక్క తీసి, పెద్ద పెద్దబీ ముక్కలుగా కట్ చేయాలి)బీ పసుపు – అర టీ స్పూనుబీ మిరప కారం – అర టీ స్పూనుబీ జీలకర్ర పొడి – టీ స్పూనుబీ కరివేపాకు – 2 రెమ్మలుబీ ఉప్పు – తగినంతబీ క్యాలీఫ్లవర్ – చిన్నది (1)బీ కొత్తిమీర తరుగు – టీ స్పూను.

**తయారీ:** బాణలిలో నూనె వేడయ్యాక జీలకర్ర, వెల్లుల్లి రెబ్బలు, అల్లం తురుము వేసి వేయించాలి బంగాళ దుంప ముక్కలు వేసి బాగా కలపాలి పసుపు, కారం, జీలకర్ర, గరం మసాలా, ఉప్పు, కరివేపాకు, ఆరేడు నిమిషాలు మధ్యమధ్యలో కలుపుతుండాలి

క్యాలీ ఫ్లవర్, కొత్తిమీర తరుగు జత చేసి బాగా కలపాలి మూత పెట్టి పది నిమిషాలు ఉడికించి దింపేయాలి.

**క్యాలీఫ్లవర్ ఆవకాయ** కావలసినవి: క్యాలీఫ్లవర్ తరుగు – మూడు కప్పులుబీ ఆవాలు – ఒకటిన్నర టీ స్పూన్లుబీ మెంతులు – అర టేబుల్ స్పూనుబీ నిమ్మరసం – 2 టేబుల్ స్పూన్లుబీ కారం – 100 గ్రా.బీ నువ్వుపప్పు నూనె – పావు కేజీబీ పసుపు – పావు టీ స్పూనుబీ ఉప్పు – తగినంతబీ వెల్లుల్లి రెబ్బలు – 10.

**తయారీ:**ముందుగా క్యాలీఫ్లవర్‌ను శుభ్రంగా కడగాలి ఉప్పు జత చేసిన నీళ్లు గోరు వెచ్చని నీళ్లలో క్యాలీఫ్లవర్ తరుగును సుమారు పది నిమిషాలు ఉంచాక, నీళ్లను వడకట్టాలి తడి పూర్తిగా పోయేవరకు క్యాలీఫ్లవర్‌ను నీడలో ఆరబెట్టాలి బాణలిలో



నూనె పోసి కాగాక, క్యాలీఫ్లవర్ తరుగు వేసి సన్న మంట మీద సుమారు ఐదు నిమిషాలు వేయించి, నూనె తీసి పక్కన ఉంచాలి (నూనెలోనే ఉంచితే ముక్కలు మెత్తబడిపోతాయి)

బాణలిలో నూనె లేకుండా మెంతులు వేయించి, చల్లారాక పొడి చేసి పక్కన ఉంచుకోవాలి ఆవాలను ఎండబెట్టి, మిక్సీలో వేసి మెత్తగా పొడి చేయాలి పెద్ద పాత్రలో క్యాలీఫ్లవర్ ముక్కలు, పక్కన ఉంచిన నూనె వేసి కలపాలి ఆవ పొడి, మెంతి పొడి, కారం, ఉప్పు, పసుపు, మెత్తగా చేసిన వెల్లుల్లి వేసి బాగా కలపాలి

నిమ్మరసం వేసి మరోమారు కలపాలి తడి లేని జాడీలో నిల్వ చేసుకోవాలి (ఫ్రిజ్‌లోఉంచితే నెల రోజుల వరకు నిల్వ ఉంటుంది విడిగా ఉంచితే 15 రోజులు మాత్రమే నిల్వ ఉంటుంది)

వేడివేడి అన్నంలో, కమ్మటి నెయ్యితో క్యాలీఫ్లవర్ ఆవకాయ అందిస్తే రుచిగా ఉంటుంది.

**ఉల్లిపాయ క్యాలీఫ్లవర్ సూప్** కావలసినవి: రౌండ్ బ్రెడ్ – 1 స్లైసుబీ వెన్న – 2 టేబుల్ స్పూన్లు (కరిగించాలి) సూప్ కోసంబీ ఉల్లి తరుగు – కప్పుబీ క్యాలీఫ్లవర్ తరుగు – కప్పుబీ వెల్లుల్లి



రెబ్బలు –2 (సన్నగా తరగాలి)బీ బటర్ లేదా ఆలివ్ ఆయిల్ – 2 టేబుల్ స్పూన్లుబీ మైదా పిండి – టేబుల్ స్పూనుబీ ఉడికించిన కూరగాయల నీళ్లు (వెజిటబుల్ స్టాక్) – 2 కప్పులుబీ పాలు– కప్పు (చిక్కటివి)బీ కుంకుమ పువ్వు – చిటికెడుబీ ఉప్పు – తగినంతబీ మిరియాల పొడి – 2 టీ స్పూన్లు.

**బ్రెడ్ బౌల్ తయారీ:** బ్రెడ్ పై భాగంలో గుండ్రంగా కట్ చేసి బౌల్ మాదిరి చేసుకోవాలి

కరిగించిన బటర్‌ను బ్రెడ్ లోపలి భాగమంతా పూతలా పూయాలి అవెన్‌ను 350 డిగ్రీల దగ్గర ప్రీహీట్ చేసి, బ్రెడ్ బౌల్స్‌ను సుమారు 20 నిమిషాలు బేక్ చేయాలి.

సూప్ తయారీ: పాన్‌లో బటర్ లేదా ఆలివ్ ఆయిల్‌ను వేడి చేసి వెల్లుల్లి రెబ్బలు వేసి కొద్ది సేపు వేయించాలిఉల్లి తరుగు, క్యాలీఫ్లవర్ తరుగు జత చేసి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించాలి మైదా పిండి వేసి బాగా కలపాలి వెజిటబుల్ స్టాక్ జత చేసి బాగా కలపాలి పాలలో కలిపిన కుంకుమ పువ్వు, ఉప్పు, మిరియాల పొడి వేసి బాగా కలిపి, మరిగాక సన్నని మంట మీద సుమారు పది నిమిషాలు ఉంచితే సూప్ బాగా చిక్కబడుతుంది సూప్‌ను బ్రెడ్ బౌల్స్‌లో వేసి వేడివేడిగా అందించాలి. (బ్రెడ్ బౌల్స్ అవసరం లేదనుకుంటే, మామూలు పాత్రలో సూప్ సర్వ్ చేసుకోవచ్చు).

**క్యాలీఫ్లవర్ పరాఠా** కావలసినవి: క్యాలీఫ్లవర్ – చిన్నది (1)బీ పచ్చి మిర్చి ముద్ద – టీ స్పూనుబీ ధనియాల పొడి – టీ స్పూనుబీ ఉప్పు –తగినంతబీ నూనె –తగినంతబీ గోధుమపిండి – 3 కప్పులు.

**తయారీ:**ముందుగా క్యాలీఫ్లవర్‌ను చిన్నచిన్న ముక్కలుగా కట్‌చేసి, గోరువెచ్చని నీటిలో పది నిమిషాలు ఉంచి తీసేయాలి తగినన్ని నీళ్లు, ఉప్పు జత చేసి మెత్తగా ఉడికించాలి

పెద్ద పాత్రలో గోధుమ పిండి, ఉడికించిన క్యాలీఫ్లవర్, పచ్చి మిర్చి ముద్ద, ధనియాల పొడి, ఉప్పు వేసి చపాతీలా కలపాలి (అవసరమనుకుంటేనే నీళ్లు జత చేయాలి) పెద్ద నిమ్మకాయ పరిమాణంలో ఉండలు చేసి పక్కన ఉంచాలి ఒక్కో ఉండను పరాఠాలా జాగ్రత్తగా ఒత్తి, పెనం మీద వేసి రెండు వైపులా నూనె వేసి కాల్చాలి కుర్మాతో కాని, పెరుగుతో కాని తింటే రుచిగా ఉంటాయి.

**క్యాలీ ఫ్లవర్ 65 :** కావలసినవి: క్యాలీఫ్లవర్ – 1 (మీడియం సైజుది)బీ కరివేపాకు – 3 రెమ్మలుబీ మైదా పిండి – 2 టేబుల్ స్పూన్లుబీ బియ్యప్పిండి – 1 టేబుల్ స్పూనుబీ కార్న్ ఫ్లోర్ – 1 టేబుల్ స్పూనుబీ మిరప కారం – 2 టీ స్పూన్లుబీ గరం మసాలా – ఒక టీ స్పూనుబీ ఉప్పు – తగినంతబీ పసుపు – పావు టీ స్పూనుబీ అల్లం వెల్లుల్లి ముద్ద – రెండు టీ స్పూన్లుబీ నూనె – వేయించటానికి తగినంత.

**తయారీ:** ఒక పాత్రలో మైదా పిండి, బియ్యప్పిండి, కార్న్ ఫ్లోర్, మిరప కారం, గరం మసాలా, ఉప్పు, అల్లం వెల్లుల్లి ముద్ద వేసి కొద్దిగా నీళ్లు జత చేసి కలపాలి క్యాలీఫ్లవర్‌ను శుభ్రం చేసి, చిన్న చిన్న ఫ్లవర్స్‌లా వచ్చేలా విడదీయాలి ఒక పాత్రలో నీళు ,, పసుపు, కొద్దిగా ఉప్పు వేసి స్టౌ మీద ఉంచి కొద్దిగా వేడయ్యాక, విడదీసిన క్యాలీఫ్లవర్‌ను అందులో వేసి కొద్దిసేపు ఉడికించి తీసేసి, కలిపి ఉంచుకున్న పిండి మిశ్రమానికి జత చేయాలి స్టౌ మీద బాణలిలో నూనె కాగాక, కొద్దికొద్దిగా తీసుకుంటూ నూనెలో వేసి బాగా వేగాక, పేపర్ టవల్ మీదకు తీసుకోవాలి కరివేపాకుతో అలంకరించి వేడివేడిగా సర్వ్ చేయాలి అన్నం, చపాతీలలోకి మాత్రమే కాదు, స్నాక్‌లా తిన్నా కూడా రుచిగా ఉంటుంది.

**క్యాలీ ఫ్లవర్ బోండా** కావలసినవి: క్యాలీ ఫ్లవర్ – అర కేజీ (చిన్న చిన్న పువ్వులుగా విడదీసుకోవాలి)బీ సెనగ పిండి – పావు కేజీబీ బియ్యప్పిండి – 50 గ్రా.బీ పచ్చి మిర్చి – 7బీ మిరప కారం – అర టీ స్పూనుబీ ఉప్పు – తగినంతబీ నూనె – 2 టేబుల్ స్పూన్లు (పిండి కలుపుకోవటానికి)బీ జీలకర్ర – అర టీ స్పూనుబీ కొత్తిమీర తరుగు – 2 టేబుల్ స్పూన్లుబీ బేకింగ్ సోడా – పావు టీ స్పూనుబీ నీళ్లు – తగినన్నిబీ నూనె – వేయించడానికి తగినంత.

**తయారీ:** పచ్చి మిరపకాయలను శుభ్రంగా కడిగి మిక్సీలో వేసుకుని మెత్తగా చేసుకోవాలి జీలకర్ర జత చేసి మరోమారు మిక్సీ పట్టి, ఒక ప్లేటులోకి తీసుకోవాలి క్యాలీఫ్లవర్ తరుగును ఉప్పు వేసిన గోరు వెచ్చని నీళ్లలో శుభ్రంగా కడిగి, మంచినీళ్లు జత చేసి, స్టౌ మీద ఉంచి, కొద్దిగా ఉడికించాలి ఒక పాత్రలో సెనగ పిండి, బియ్యప్పిండి, ఉప్పు వేసి బాగా కలపాలి నూనె జత చేసి మరోమారు ఉండలు లేకుండా బాగా కలపాలి తగినన్ని నీళ్లు జత చేసి బజ్జీల పిండిలా కలుపుకోవాలి మిరప కారం, పచ్చిమిర్చి ం జీలకర్ర మిశ్రమం జత చేసి మరోమారు కలపాలి చివరగా కొత్తిమీర జత చేసి మరోమారు కలిపి, మూత పెట్టి, అరగంటసేపు పక్కన ఉంచాలి స్టౌ మీద బాణలిలో నూనె వేసి కాగనివ్వాలి కలిపి ఉంచుకున్న పిండికి బేకింగ్ సోడా జత చేయాలి

కొద్దిగా ఉడికించుకున్న క్యాలీఫ్లవర్ ముక్కలను బొండాల మాదిరిగా పిండిలో ముంచుతూ నూనెలో వేయాలి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించి, పేపర్ టవల్ మీదకు తీసుకోవాలి సాస్, కెచప్, చట్నీలతో సర్వ్ చేయాలి.(నూనెలో వేయించినవి తిన్న తరవాత మజ్జిగ తాగితే మంచిది. నూనె పదార్థాలకు మజ్జిగ విరుగుడుగా పనిచేస్తుంది)

**గోబీ మంచూరియా :** కావలసినవి: క్యాలీఫ్లవర్ – 1బీ మైదా పిండి – కప్పుబీ కార్న్ ఫ్లోర్ – కప్పుబీ పచ్చి మిర్చి – 6బీ అల్లం తురుము – టీ స్పూనుబీ వెల్లుల్లి ముద్ద – టీ స్పూనుబీ ఉప్పు – తగినంతబీ ఉల్లి తరుగు – కప్పుబీ ఉడికించిన బఠాణీ – కప్పుబీ సోయా సాస్ – టీ స్పూనుబీ అజినమోటో– అర టీ స్పూనుబీ నూనె– డీప్ ఫ్రైకి సరిపడాబీ ఉల్లికాడల తరుగు – పావు కప్పు.

**తయారీ:** ముందుగా క్యాలీఫ్లవర్‌ను శుభ్రంగా నీళ్లతో కడిగి చిన్నచిన్న ముక్కలుగా కట్ చేసి కొద్దిగా ఉడికించాలి మిక్సీలో పచ్చిమిర్చి, అల్లం, వెల్లుల్లి వేసి మెత్తగా చేయాలి



పెద్ద పాత్రలో క్యాలీ ఫ్లవర్ తరుగు, అల్లం వెల్లుల్లి పచ్చిమిర్చి ముద్ద, ఉడికించిన బఠాణీ, ఉల్లి తరుగు, ఉప్పు వేసి బాగా కలపాలి

కార్న్‌ఫ్లోర్, మైదా పిండి వేసి పకోడీల పిండిలా కలపాలి (నీళ్లు పోయకూడదు)

బాణలిలో నూనె కాగాక క్యాలీఫ్లవర్ మిశ్రమాన్ని చిన్న చిన్న మంచూరియాలుగా వేసి దోరగా వేయించి కిచెన్ న్యాప్‌కిన్ మీదకు తీసుకోవాలి వేరొక బాణలిలో కొద్దిగా నూనె వేసి కాగాక వెల్లుల్లి రెబ్బలు, అల్లం తురుము, పచ్చి మిర్చి తరుగు, ఉల్లి కాడల తరుగు వేసి వేయించాలి తయారైన మంచూరియాలను వేసి అన్నీ కలిసేలా కలుపుతుండాలి

చిన్న గిన్నెలో కొద్దిగా కార్న్‌ఫ్లోర్, తగినన్ని నీళ్లు వేసి పల్చగా పిండి కలిపి, బాణలిలోని మంచూరియాల మీద వేసి కలపాలి సోయాసాస్, అజినమోటో వేసి మరోమారు కలిపి రెండు నిమిషాలలో దింపేసి, టొమాటో సాస్‌తో సర్వ్‌చేయాలి.

## బోనాల పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు



ఎల్ బి నగర్ (ప్రశ్న న్యూస్) బోనాల పండుగ సందర్భంగా గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి డివిజన్లోని కోదండరాం నగర్ కాలనీలో శ్రీ పోచమ్మ దేవాలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా పాల్గొని నిర్వహించిన ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. గడ్డిఅన్నారం డివిజన్ ప్రజలందరూ సుఖశాంతుల్ని నింపాలని అందరికీ ఆయురారోగ్యాలూ కలగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఆలయానికి వచ్చిన కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి ని ఆలయ కమిటీ ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్



**పెద్దపల్లి (ప్రశ్న న్యూస్)** పెద్దపల్లి నియోజకవర్గంలో ,జూలపల్లి మండలం తెలుకుంట గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎల్లమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొని ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని అమ్మవార్లకు ప్రత్యేక పూజ నిర్వహించి, అమ్మ వారి ఆశీస్సులు తీసుకున్న బీజేపీ నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మ వార్ల దీవెనలతో నియోజకవర్గంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో,సుఖ సంతోషాలతో,పాడి పంటలతో సువిశాలంగా ఉండాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్,మడ్డి అంజయ్య గౌడ్,పంజాల లచ్చయ్య గౌడ్,అడ్డగుంట పర్సయ్య గౌడ్,పల్లె సత్తయ్య గౌడ్,బత్తిని రాజయ్య గౌడ్,కోడూరి నర్సయ్య గౌడ్,అశోక్ గౌడ్ బీజేపీ నాయకులు అడ్డగుంట ధర్మరాజు గౌడ్,సంఘం వేణు,కోడూరి చంద్రమౌళి,గజ్జెటి సంపత్, సంఘం రాజు,పంజాల రాజు, మర్రిపెల్లి కుమార్, మిస అభిషేక్ భక్తులు పాల్గొన్నారు.

## వస్త్రమూట వ్యాపారుల సహకార సంఘం నూతన కమిటీ ఎన్నిక

**- అధ్యక్షులు వంగ వీరాస్వామి**



**పెద్దపల్లి (ప్రశ్న న్యూస్)** నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవము , వార్షికోత్సవము గోదావరిఖని లోని స్థానిక మార్కండేయ కాలనిలోని లక్ష్మిప్రసన్న ఫంక్షన్ హాల్ నందు జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంఘం గౌరవ అధ్యక్షులు ,రామగుండం శాసన సభ్యులు కోరుకంటి చందర్ ను అహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతు మీరు గౌరవ అధ్యక్షునిగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా వుందని,మీకు ఏ కష్టం కలిగిన మీకు సహాయం చేయాడనికి తోడుగా వుంటానని ,మీ సభ్యులకు 50,000 వరకు బ్యాంక్ లోన్ ఇచ్చే సౌకర్యం కల్పిస్తానని,మీ సంఘానికి కార్యాలయం కోసం ఒక గుంట భూమి ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమం లో అద్యక్షులు వంగవీరస్వామి, ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజమొగిలి , సలహాదారులు చింతకింది శంకరయ్య, ఉపాధ్యక్షులు ఆడపు రాజమౌళి, పిట్టగట్టయ్య,గట్ల లక్ష్మణ్ ,బద్దపూరి అనిల్, కార్యనిర్వహణ కార్యదర్శి కంది కట్ల మహేష్ , కోశాధికారి కందికట్ల సురేష్, జాయింట్ సెక్రటరీలు తాడికొండ రాజమౌళి, బూర కుమారస్వామి, మెండే రాము, కార్యవర్గ సభ్యులు ములుగు శంకర్, కందికట్ల కేశవ్, కే సాయి తదితరులు పాల్గొన్నారు.

## అక్కల బస్తీలో కోలాహలంగా బోనాలు

**- పీసీసీ నేతలు మ్యాడం బాలకృష్ణ సుప్రభాత రావు రాకతో యువకుల కేరింతలులి**

**- ఉత్సాహంగా పాల్గొన్న ప్రజలు**

మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )రామాయంపేట పట్టణంలోని అక్కలబస్తీ కోలాహలంగా మారింది. ఆదివారం నాడు జరిగిన బోనాల ఉత్సవాలు పట్టణంలో కొత్త శోభను తెచ్చాయి. అమ్మవారి బోనాల ఊరేగింపులో లిప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నేతలు సుప్రభాత రావు, మ్యాడమ్ బాలకృష్ణలి రాకతో స్థానిక యువకులు కేరింతలతో హోరెత్తించారు. ఈ తుల్జా భవానీ యువజన సంఘం నాయకులు పీసీసీ నేతలను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హఫీజ్ మోల్సాబ్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోవర్ధన్, కాంగ్రెస్ నాయకులు డాకి స్వామి, అల్లాడి వెంకటేష్, ఎంపీటీసీ ప్రసాద్, గొండ స్వామి, జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సల్మాన్, కో కోఆర్డినేటర్ శ్రీకాంత్ రెడ్డి, యువజన నేతలు నవీన్, అశోక్, నాగేందర్, నవీన్ చౌదరి, జాకీర్, చింటు, జయంత్, రాహుల్, రవితేజ, రాజశేఖర్, అరుణ్, ప్రకాష్, నరేష్, రాజ్ కుమార్ తదితులున్నారు

## ఘనంగా గంగాపుత్రుల బోనాల జాతర



**మంథని (ప్రశ్న న్యూస్ )** బెస్త కులస్తుల ఆరాధ్య దైవం గంగమ్మ తల్లి బోనాల జాతరను మంథని గంగా పుత్రుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంథని మునిసిపాలిటీ పరిధిలోని బోయిన్ పేట్ కు చెందిన బెస్త కులస్తులు తమ కుల దైవం గంగాదేవిని పల్లకిలో ఊరేగిస్తూ డప్పు చప్పుళ్లతో, బాజా భజంత్రీలతో,డి జె మోతలతో బయలు దేరగా మంత్రపురి మార్మోగిపోయింది. గంగాపుత్ర సంఘానికి చెందిన మహిళలు బోనాలు ఎత్తుకొని మంత్రపురి పురవీధుల గుండా అంబేద్కర్ చౌరస్తాకు చేరుకోగా డప్పు కళాకారుల బృందం ఆటలు అలరించాయి. అనంతరం మంథని సమీపంలోని గోదావరి నదికి వెళ్లి గంగమ్మ తల్లికి బోనాల నైవేద్యం సమర్పించి తమ కుటుంబాలను చల్లగా చూడాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మంథని మునిసిపల్ చైర్పర్సన్ పుట్ట శైలజ ముఖ్యఅతిథిగా పాల్గొనగా గంగా పుత్రుల సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంగళవారం దాకా మంచినీళ్లు రావు

**- మునిసిపల్ కమిషనర్**



**మంథని (ప్రశ్న న్యూస్ )** జూలై 15న త్రాగు నీటి సరఫరా నిలిపివేసిన మంథని మునిసిపాలిటీ జూలై 18 మంగళవారం వరకు రెండు రోజుల పాటు మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ ఉన్నందున తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని మునిసిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ మంథని పట్టణ ప్రజలకు తెలియజేశారు. నీళ్లను పొదుపుగా వాడుకోవాలని సూచించారు. పరిస్థితిని గమనించి మంథని ప్రజలు సహకరించాలని కోరారు.

## రెండో వార్డులోని నూతన సైడ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన పుట్ట శైలజ



**మంథని( ప్రశ్న న్యూస్ )** మంథని మున్సిపల్ పరిధిలోని అంబేడ్కర్ నగర్ ముత్యాలమ్మ రెండో వార్డ్ లోని నూతన సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను పర్యవేక్షించిన మంథని మున్సిపల్ ఛైర్పర్సన్ పుట్ట శైలజ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ శ్రీపతి బానయ్య పాపారావు కాయితి సమ్మయ్య నక్క దేవేంద్ర శంకర్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అమ్మవారిని దర్శించుకున్న ఈటల రాజేందర్, కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) మల్కాజ్గిరి లోని బోనాల సందర్భంగా ఉజ్జయిని మహంకాళి అమ్మవారి దర్శనం చేసుకున్న ఈటెల రాజేందర్ బీజేపీ కాంపెయిన్ కమిటీ చైర్మన్, మురళీధర్ రావు బిజెపి మధ్యప్రదేశ్ ఇంచార్జ్, మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



## అమ్మకు బోనం సమర్పించిన ఎల్లమ్మబండ జనం



**కూకట్ పల్లి(ప్రశ్న న్యూస్)** తెలంగాణ పెద్ద పండుగలలో ఒకటైన బోనాల పండుగ ఎల్లమ్మబండ లో ఘనంగా జరిగాయి.ఆషాఢమాసం లో జరుపుకునే ఈ పండుగ ప్రతి కుటుంబం ఆడపడుచులను పిలుచుకుని చీర సారా పెట్టి భక్తి శ్రద్ధలతో వారిచేత నైవేద్యం వండించి మట్టికుండను ముస్తాబు చేసి పసుపు కుంకుమ లు వేప రెమ్మలు లో డప్పు దారువులతో పోతురాజుల ఆటతో ఆ ప్రాంతం అంత చూడ ముచ్చటగా కనిపించింది.చిన్న పెద్ద అంతా కలిసి గుళ్లకు వెళ్లి పిల్లా పాపలు,సమస్త ప్రజానికం ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండేలా చల్లగా ఉండేలా చూడమని మొక్కుకున్నారు.



# మీ వెంటే మేమంతా

**- వైసీపీకి అండగా మైనారిటీలు**

**- జగనన్నను మళ్లీ సీఎం చేసుకోవడమే లక్ష్యం**

**- వైసీపీ మైనారిటీ కార్యాలయ ప్రారంభోత్సవంలో మగ్దూమ్ వెల్లడి**





**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్ )** రాష్ట్రంలోని మైనారిటీలందరూ వైసీపీ వెంటే ఉన్నారని, 2024లో మళ్లీ జగనన్నను సీఎం చేసుకోవడమే లక్ష్యమని వైసీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎండీ. మగ్ధూమ్ మొహిద్దీన్ అన్నారు. ఆదివారం దర్గావీధిలో వైసీపీ మొనారిటీ విభాగం నూతన కార్యాలయాన్ని మైనారిటీ నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరైన వైసీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కొండూరు సునీల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మగ్ధూమ్ మాట్లాడుతూ గతంలో కూడా 2014 నుండి 2019 వరకు మైనారిటీ కార్యాలయాన్ని నిర్వహించామన్నారు. ప్రస్తుతం మైనారిటీల సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు వీలుగా పెద్ద మసీదువీధి, దర్గావీధి, సాధుపేట, బనిగిసాహెబ్ పేటలకు దగ్గరగా దర్గావీధిలో మైనారిటీ కార్యాలయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఇక పై మైనారిటీ పత్రికా సమావేశాలన్నీ ఇక్కడ నుండే నిర్వహిస్తామన్నారు. అలాగే ఇటీవల కాలంలో ప్రతిపక్ష పార్టీలు నోటికొచ్చినట్లుగా మాట్లాడుతున్నారని ఇది మంచి పద్ధతి కాదని అన్నారు ఎవరి పాలనలో ప్రజలకు మేలు జరుగుతుందో ప్రజలకు తెలుసన్నారు. ప్రజలందరూ జగన్ మోహన్ రెడ్డికే తిరిగి పట్టం కడతారని తెలిపారు. కొండూరు సునీల్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీల పార్టీ అని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా పరిపాలన అందిస్తూ ప్రజల ఆశీర్వాదాలు పొందుతున్నారని ప్రజలందరూ వైసీపీ వెంట ఉన్నారని తెలిపారు. ప్రతిపక్షాలు అను నిత్యం అసత్య ప్రచారాలు చేస్తూ లేని పోని నిరాధారమైన నిందలు వేస్తూ ప్రజలను వైసీపీ నుండి దూరం చేయాలనే కుటిల యత్నం చేస్తున్నారని ఆరోపించారు. 2024 ఎన్నికల్లో ప్రజలు సరైన రీతిలో బుద్ధి చెబుతారన్నారు. వైసీపీకి 85 శాతం ముస్లిం ఓటు బ్యాంక్ ఉందని స్పష్టం చేశారు. గూడూరు పట్టణ మైనారిటీల సమస్యల పరిష్కారానికి ఈ కార్యాలయం ఒక వేదికగా మారుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి మగ్దూమ్, కొండూరు సునీల్ రెడ్డి, బాబు, జమీర్, షబ్బీర్, కొట్టు అశోక్, సందాని బాషా, యస్దాన్, అర్షద్, షాకిర్, బిఎస్ఎన్ఎల్ యస్దాని, నయీమ్, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## తాత ముత్తాల వారసత్వం లేదు..

### అయినా కష్టపడి దుబాయ్ రిటైల్‌కు సుల్తాన్‌గా మారాడు..

### ఇదీ యూసుఫ్ అలీ ఇన్‌స్పిరేషన్ స్టోరీ!



ఆయనేం హార్వర్డ్‌లో చదువుకోలేదు. కనీసం పట్టభద్రుడు కూడా కాదు. తాతముత్తాతల వారసత్వం అసలే లేదు. దుబాయ్‌లో ఒక్క పెట్రోలు బావి కూడా లేదు. అయితేనేం.. ఆ ఇసుక నేలల్లోనే అవకాశాల్ని తవ్వి తీశారు. సూపర్ మార్కెట్‌తో మొదలైన లులు గ్రూప్.. ఎల్లలు దాటి విస్తరించింది. హైదరాబాద్‌లోనూ అడుగుపెట్టింది. లులు గ్రూప్ అధినేత యూసుఫ్ అలీ జీవితం వేయి వ్యక్తిత్వ వికాస గ్రంథాలకు సమానం. కేరళకు చెందిన యూసుఫ్ అలీ.. 37 దేశాల్లో 50వేల మందికి ఉపాధినిస్తున్న పెద్ద బిజినెస్‌మాన్. దుబాయ్ రిటైల్ రారాజు. తన దగ్గర భారతీయులనే ఉద్యోగంలో పెట్టుకోవడం అతని ప్రత్యేకత. 'మనవాళ్లకు మనమే అవకాశం ఇవ్వాలి' అనేది తన విధానం. యూసుఫ్ ఆస్తుల విలువ రూ.42,795 కోట్ల పైమాటే. త్రిస్సూర్ సమీపంలోని నట్టిక సొంతూరు. మధ్యతరగతి కుటుంబంలో పుట్టాడు. యూసుఫ్ తండ్రి అహ్మదాబాద్‌లో కిరాణా దుకాణం నడిపేవాడు. దీంతో, యూసుఫ్ అలీ తన పెదనాన్న వద్ద పెరిగాడు. లాయర్ కావాలన్నది ఆ పసివాడి కల. కానీ టీనేజ్‌లోనే చిల్లర వ్యాపారంలోకి రాక తప్పలేదు. అహ్మదాబాద్ వెళ్లకా తప్పలేదు. తండ్రికి సాయం చేస్తూ మెలకువలు నేర్చుకున్నాడు. పార్ట్‌టైమ్‌గా బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో డిప్లొమా చేశాడు. సరిగ్గా అదే సమయంలో కేరళ నుంచి అరబ్ దేశాలకు వలస వెళ్లేవారి సంఖ్య పెరిగింది. ఆ అవకాశాన్ని అలీ వదులుకోలేదు. తల్లి తరపు బంధువు దుబాయ్‌లో రిటైల్ స్టోర్ నడుపుతున్నాడని ఎవరో చెప్పారు. ఆ బాదరాయణ బంధుత్వాన్ని పట్టుకుని దుబాయ్ విమానం ఎక్కాడు. అప్పటికి అలీ వయసు సరిగ్గా పద్దెనిమిది.

### మార్కెట్‌పై గురి

దూరపు చుట్టానికి సాయంగా ఉంటూనే దుబాయ్ మార్కెట్‌ను లోతుగా అధ్యయనం చేశాడు. ఏ వస్తువులు ఎక్కువగా దిగుమతి అవుతున్నాయి, ఎలాంటి సరుకులకు డిమాండ్ ఉన్నది అనేది గమనించేవాడు. విదేశాలకు వెళ్లడానికి ఏ చిన్న అవకాశం వచ్చినా వదిలేవాడు కాదు. అలా ఆస్ట్రేలియా, హాంకాంగ్, సింగపూర్ చుట్టొచ్చాడు. ఆ దేశాల్లో సూపర్ మార్కెట్లు, హైపర్ మార్కెట్ల ట్రెండ్‌ను గమనించాడు. ఆర్థికంగా కుదుటపడిన తర్వాత అబుదాబీలో సూపర్ మార్కెట్ తెరిచాడు. అప్పటికి అలీ వయసు ముప్పై నాలుగు. ఆ నిర్ణయం.. అలీ జీవితాన్నే కాదు, రిటైల్ రంగాన్నే మార్చేసింది. అంతలోనే గల్ఫ్ యుద్ధం ముంచుకొచ్చింది. చాలామంది కేరళీయులు సొంతదేశానికి తిరిగి వెళ్లసాగారు. యుద్ధ వాతావరణాన్ని చూసి కూడా అలీ తన ఆలోచనను మార్చుకోలేదు. దుబాయ్‌లోని అన్ని ప్రాంతాల్లో సూపర్ మార్కెట్లు తెరవాలనుకున్నాడు. ఇదే విషయాన్ని దుబాయ్ సుల్తాన్‌తో పంచుకున్నాడు. 'ఇలాంటి పరిస్థితుల్లో ఇంత పెట్టుబడి పెట్టి సూపర్ మార్కెట్లు తెరవడం వల్ల లాభం కంటే నష్టమే ఎక్కువ.. ఆలోచించు' అని సలహా ఇచ్చారాయన. 'ఎలాంటి పరిస్థితుల్లో అయినా ప్రజలకు నిత్యావసర సరుకులు అవసరం. పైగా నా కంటే సామాన్య ప్రజలకే సూపర్ మార్కెట్ల వల్ల ఉపయోగం ఉంది' అని ఒప్పించాడు అలీ. చూస్తుండగానే దుబాయ్ మొత్తం యూసుఫ్ అలీ సూపర్ మార్కెట్లు వెలిశాయి. ఆ తర్వాత తయారీ, ఎగుమతులు, దిగుమతులు, ఆతిథ్యం, ఫుడ్ ప్రాసెసింగ్, కమోడిటీ ట్రేడింగ్, శీతల పానీయాలు, కన్వెన్షన్ సెంటర్లు, లగ్జరీ హోటల్స్, ట్రావెల్ అండ్ టూరిజం.. ఇలా ఎన్నో విభాగాల మీద దృష్టి పెట్టాడు. అతి కొద్దిరోజుల్లోనే 'లులు గ్రూప్ ఆఫ్ కంపెనీస్' ప్రపంచ రిటైల్ రంగంలో నెంబర్ వన్‌గా నిలిచింది. ఎన్నో కంపెనీల్లో వాటాలు కొన్నాడు అలీ. దుబాయ్‌కి వలస వచ్చే భారతీయులకు ఉపాధి మార్గం చూపడం తన బాధ్యతగా భావించాడు. కాబట్టే, ఆయన స్టోర్లలో భారతీయ సిబ్బందే ఎక్కువగా కనిపిస్తారు. ఇతర దేశాల్లో భారతీయులకు అత్యధికంగా ఉపాధి కల్పించిన సంస్థగా లులు గ్రూప్ రికార్డు కెక్కింది. ఈ సేవలకు ప్రవాస భారతీయ సమ్మాన్, పద్మశ్రీ పురస్కారం అందుకున్నారు ఆయన.

### అత్యంత వేగంగా

విస్తరి స్తున్న హైదరాబాద్ నగరాన్ని తన వ్యాపార స్కందావారంగా మార్చుకుంటున్నారు అలీ.త్వరలోనే ఇక్కడ లులు మాల్, లులు హైపర్ మార్కెట్ ప్రారంభం కానున్నాయి. దాదాపు ఐదొందల కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టేందుకు తెలంగాణ సర్కారుతో ఒప్పందం కుదుర్చుకున్నారు. 'తెలంగాణకు వచ్చిన ప్రతిసారి నా మాతృభూమి కేరళలో అడుగుపెట్టిన భావన కలుగుతుంది' అంటారు అలీ.

# ఏ కూటమిలో ఎన్ని పార్టీలు?

## - నేడు విపక్షాల భేటీ, రేపు ఎన్డీయే కూటమి భేటీ

వచ్చే ఏడాది జరగనున్న లోక్ సభ ఎన్నికల కోసం పార్టీలు సమాయత్తం అవుతున్నాయి. అధికారంలోని ఎన్డీయేను దింపేయాలని ప్రతిపక్షాలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ ప్రయత్నాల నుంచే విపక్ష కూటమి కోసం అడుగులు పడుతున్నాయి. గత నెల పట్నాలో 15 ప్రతిపక్ష పార్టీలు సమావేశం అయ్యాయి. మళ్లీ నేడు, రేపు రెండు రోజుల పాటు బెంగళూరులో విపక్ష ఐక్య కూటమి పార్టీల మేదోమథనం జరగనుంది. ఇదిలా ఉండగా వరుసగా మూడోసారి అధికారాన్ని కొనసాగించాలనే పట్టుదలతో ఎన్డీయే కూడా నేడు మిత్రపక్షాలతో భేటీ అవుతున్నది. బీజేపీ రెండో టర్మ్‌లో ఎన్డీయే పార్టీల సమావేశం కావడం ఇదే తొలిసారి. గత లోక్ సభ ఎన్నికల్లో గెలిచిన సీట్లు కొన్ని వచ్చే లోక్ సభ ఎన్నికల్లో కోల్పోయినా ఇతర సీట్లను గెలుచుకోవాలని, మిత్ర పక్షాల మద్దతుతోనూ సంఖ్యా బలం పెంచుకుని పార్లమెంటులో మెజార్టీ స్థానాలను నిలుపుకోవాలకి ఎన్డీయే భావిస్తున్నది. ఇందులో భాగంగానే మిత్ర పార్టీలతో ఓ భేటీకి ప్లాన్ చేసింది. లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీజేపీని ఎదుర్కోవడానికి విపక్షాల ఏకతాటి మీదికి వచ్చే ప్రయత్నాలు చేస్తున్న విపక్షాలు, అధికారాన్ని కాపాడుకోవడానికి బీజేపీ వ్యూహంలో భాగంగా నిర్వహిస్తున్న సమావేశాలు రెండూ ఒకేసారి జరుగనుండటంతో లోక్ సభ ఎన్నికల వేడి ఇప్పుడే మొదలైందా అన్నట్టుగా మారింది. ఒకరకంగా ఈ భేటీలు పార్టీల బలాబలాలనూ ప్రదర్శిస్తున్నట్టుగానూ కనిపిస్తున్నది. ఈ సందర్భంలోనే ఈ రెండు సమావేశాల్లో హాజరు కాబోతున్న.. ఏ పార్టీ ఏ జట్టు అనే విషయాలనూ తెలుసుకుందాం. ముందుగా అధికార ఎన్డీయే కూటమి సమావేశంలో మొత్తం 29 పార్టీల నుంచి నేతలు హాజరు కాబోతున్నట్టు తెలిసింది. ఇప్పటికి ఎన్డీయేతో 24 పార్టీలు ఉన్నాయి. మరో ఐదు పార్టీలు ఈ నెల 18న జరగనున్న ఎన్డీయే భేటీలో పాల్గొనబోతున్నాయి. ప్రస్తుతం ఎన్డీయేలో ఉన్న పార్టీల జాబితా ఇలా ఉన్నది. 1. బీజేపీ, 2. ఏఐఏడీఎంకే, 3. శివసేన (షిండే వర్గం), 4. ఎన్‌పీపీ (నేషనల్ పీపుల్స్ పార్టీ మేఘాలయ), 5. ఎన్‌డీపీపీ (నేషనల్ డెమోక్రటిక్ ప్రొగ్రెసివ్ పార్టీ), 6. ఎస్‌కేఎం (సిక్కిం క్రాంతికారి మోర్చా), 7.జేజేపీ, 8. ఐఎంకేఎంకే (ఇండియా మక్కల్ కల్వి మున్నేట్ర కజగం), 9. ఏజేఎస్‌యూ (ఆల్ జార?ండ్ స్టూడెంట్స్ యూనియన్), 10. ఆర్‌పీఐ, 11. ఎంఎన్‌ఎఫ్ (మిజో నేషనల్ ఫ్రంట్), 12. తమిళ మనీలా కాంగ్రెస్, 13. ఐటీఎఫ్‌టీ, 14. బీపీపీ(బోడో పీపుల్స్ పార్టీ), 15. పీఎంకే (పాటిల్ మక్కల్ కచ్చి), 16. ఎంజీపీ (మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీ), 17. అప్నా దళ్ (సోనెలాల్), 18. ఏజీపీ, 19. రాష్ట్రీయ లోక్ జన్ శక్తి పార్టీ (పరాస్), 20. నిషాద్ పార్టీ, 21. యూపీపీఎల్ (యునైటెడ్ పీపుల్స్ పార్టీ లిబరల్ అస్సాం), 22. ఆల్ ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్ పుదుచ్చేరి, 2. శిరోమణి అకాలీ దళ్ సంయుక్త (దిండా), 24. జనసేనలు ప్రస్తుతం ఎన్డీయేలో ఉన్నాయి. కాగా, కొత్తగా మరో ఐదు పార్టీలు చేరాయి. అవి ఎన్సీపీ (అజిత్ పవార్ వర్గం), 2. ఎల్జేపీ (రామ్ విలాస్ పాశ్వాన్), 3. హిందుస్తాన ఆవామ్ మోర్చా జితన్, 4. ఆర్ఎల్ఎస్పీ, 5. ఎస్బీఎస్పీలు. ఇక ప్రతిపక్ష కూటమికి జరుగుతున్న ప్రయత్నాల్లో పాలుపంచుకుంటున్న పార్టీల సంఖ్య 26. వాటి వివరాలు ఇలా ఉన్నాయి. పట్నా సమావేశంలో 15 పార్టీలు పాల్గొన్నాయి. ఆర్ఎల్‌డీ నేత రాలేకపోయారు. ఆ తర్వాత ఇటీవలే ఎనిమిది పార్టీలు చేరాయి. తాజాగా, మరో రెండు పార్టీలు క్రిష్ణ పటేల్ సారథ్యంలోని అప్నా దళ్ (కే), తమిళనాడుకు చెందిన మనితనేయ మక్కల్ కచ్చిలు బెంగళూరులోని విపక్షాల సమావేశానికి హాజరవుతాయి. పట్నాలో జేడీయూ, కాంగ్రెస్,



డీఎంకే, తృణమూల్ కాంగ్రెస్, ఆర్జేడీ, ఎన్సీపీ, ఆప్, సీపీఎం, సీపీఐ, సీపీఎంఎల్(ఎల్), సమాజ్‌వాదీ పార్టీ, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ, శివసేన (ఉద్ధవ్), జేఎంఎంలు పాల్గొన్నాయి. ఆర్ఎల్‌డీ నుంచి ప్రతినిధి దీనికి హాజరు కాలేకపోయారు. ఆ తర్వాత ఎనిమిది పార్టీలు ముస్లిం లీగ్, కేరళ కాంగ్రెస్ (జోసెఫ్), కేరళ కాంగ్రెస్ (మణి), ఎండీఎంకే, కేడీఎంకే, వీసీకే, ఫార్వర్డ్ బ్లాక్, ఆర్ఎస్‌పీలు ఈ కూటమిలోకి వచ్చాయి. ఆ తర్వాత రెండు పార్టీలు కూడా చేరుతుండటంతో బెంగళూరులో నిర్వహిస్తున్న ప్రతిపక్షాల సమావేశానికి మొత్తం 26 పార్టీల ప్రతినిధులు రాబోతున్నట్టు తెలుస్తున్నది. ఈ సమావేశానికి సోనియా గాంధీ కూడా హాజరు కావడంతో విభేదాలు చాలా వరకు మెత్తబడే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. వీలైనంత వరకు ముందుకు వెళ్లడానికి ప్రయత్నాలు జరుగుతాయని తెలుస్తున్నది. ఈ సమావేశానికి ఒక్క రోజు ముందే కాంగ్రెస్ ఢిల్లీ ఆర్డినెన్స్‌ను వ్యతిరేకిస్తూ ఆప్‌ను తన దారి తిప్పుకుంది.

## ఎస్సారెస్పీలోకి కొనసాగుతున్న వరద



నిజామాబాద్ : జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి వరద మొదలైంది. గోదావరి పరివాహక ప్రాంతంలో నాలుగైదు రోజులుగా కురుస్తున్న వానలకు 27,000 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది. దీనికి తోడుగా ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకంలో భాగంగా ముప్కాల్ పంప్ హౌస్ నుంచి కాళేశ్వరం జలాలను 3000 క్యూసెక్కులు ఎత్తిపోస్తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 27.550 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. గత ఏడాది ఇదే సమయానికి 76 టీఎంసీలు నీళ్లు ఉన్నట్లుగా నీటిపారుదల శాఖ వెల్లడించింది.

### ఒకేసారి 150 మోమోలు తిన్న యువకుడు..

## అస్వస్థతకు గురై మృతి



పందెం.. ఓ యువకుడి నిండు ప్రాణాలను బలి తీసుకున్నది. ఒకేసారి 150 మోమోలు తినడంతో, తీవ్ర అస్వస్థతకు గురై ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన బీహార్‌లోని గోపాల్‌గంజ్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గోపాల్‌గంజ్‌కు చెందిన బిపిన్ కుమార్ పాశ్వాన్(25) మొబైల్ రిపేర్ షాపు నిర్వహిస్తున్నాడు. రెండు రోజుల క్రితం పాశ్వాన్ తన స్నేహితులను కలిశాడు. అందరూ కలిసి ముచ్చటిస్తుండగా, మోమోలు ఎవరు ఎక్కువ తింటారో చూద్దామని ఫ్రెండ్స్ పందెం కాశారు. ఆ తర్వాత పాశ్వాన్ ఏకంగా 150 మోమోలను తిన్నాడు. తీవ్ర అస్వస్థతకు గురైన పాశ్వాన్ స్పృహ కోల్పోయాడు. దీంతో అతన్ని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అప్పటికే పాశ్వాన్ ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పాశ్వాన్ డెడ్ బాడీని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

**విష ప్రయోగం జరిగిందంటున్న తండ్రి..**

తన కుమారుడిపై అతని స్నేహితులు విష ప్రయోగం జరిపారని పాశ్వాన్ తండ్రి ఆరోపించారు. పాశ్వాన్‌ను కావాలనే చంపారని పేర్కొన్నాడు. కావాలనే మోమోలో విషం నింపి, పందెం కాశారని, అవి తినడంతో చనిపోయాడని పేర్కొన్నాడు తండ్రి. తమ కుమారుడి మృతి కేసులో విచారణ జరిపి, కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు.

# హిమాన్షు మాటల్లో తప్పేం లేదు

- హిమాన్షు చేసిన వ్యాఖ్యలను సమర్థించిన మంత్రి కేటీఆర్
- హిమాన్షు చేసిన వ్యాఖ్యల్లో ఎలాంటి తప్పులేదని స్పష్టం చేసిన కేటీఆర్
- రాహుల్ గాంధీకి ఎడ్లు తెలీదు, వడ్లు తెలీదు
- రేవంత్ రెడ్డిపై మరోసారి విమర్శలు గుప్పించిన మంత్రి
- రేవంత్ రెడ్డి గాంధీ భవన్ లో ఉన్న గాడ్సే అంటూ ఘాటు వ్యాఖ్యలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) గత మూడు రోజులుగా తెలంగాణ రాజకీయాల్లో సీఎం కేసీఆర్ మనవడు, మంత్రి కేటీఆర్ కుమారుడు కల్వకుంట్ల హిమాన్షు ఇచ్చిన స్పీచు గురించే చర్చ నడుస్తోంది. అయితే హైదరాబాద్ శివార్లలోని కేశవనగర్ సర్కారు స్కూల్‌ను కార్పొరేట్ పాఠశాల రేంజ్‌లో తీర్చిదిద్దటం గురించి మాట్లాడుకోవటం ఒకఎత్తైంతే ఆ స్కూల్ ప్రారంభోత్సవం రోజున హిమాన్షు ఇచ్చిన స్పీచ్ గురించి జోరుగా చర్చ జరగటం మరో ఎత్తు. కేశవనగర్ స్కూల్ దుస్థితి చూసి తనకు కన్నీళ్లొచ్చాయని.. ఇలాంటి స్కూళ్లు ఇంకా చాలా ఉన్నాయంటూ హిమాన్షు చెప్పటంతో విపక్షలు అదే మాటను పట్టుకున్నాయి. ప్రభుత్వ పని తీరును సీఎం కేసీఆర్ మనవడు తన మాటలతోనే స్పష్టంగా వివరించాడని పెద్దఎత్తున విమర్శలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే హిమాన్షు వ్యాఖ్యలపై మంత్రి కేటీఆర్ తాజాగా స్పందించారు. జగిత్యాల జిల్లాలో పర్యటించిన మంత్రి కేటీఆర్ ఎమ్మెల్యే సంజయ్ నివాసంలో మాట్లాడారు. ఈ నేపథ్యంలోనే హిమాన్షు మాట్లాడిన మాటల్లో తప్పేమీ లేదని సరిగ్గానే చెప్పాడని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతీ ప్రభుత్వ పాఠశాలను కేసీఆర్ సర్కారు బాగు చేస్తోందని చెప్పుకొచ్చారు.

మరోవైపు రేవంత్ రెడ్డి ఉచిత కరెంట్ వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి మాటలు అవగాహనా రాహిత్యానికి నిదర్శనమని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రైతులపై రేవంత్ చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనతో రైతులకు కరెంటు, విత్తనాలు ఇవ్వలేని పరిస్థితి ఉండేదని విత్తనాలు, ఎరువుల కోసం చెప్పుల్ని లైన్‌లో పెట్టి నిల్చున్నది నిజం కాదా అంటూ ఆనాటి పరిస్థితులను కేటీఆర్ గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలనలో రైతుల పరిస్థితి పూర్తిగా మారిపోయిందని కేటీఆర్ స్పష్టం చేశారు. రైతులకు 3 గంటల కరెంట్ చాలు అన్న రేవంత్ రెడ్డి మాటలు పార్టీ మాటలు కాదా అని కేటీఆర్ ప్రశ్నించారు. కేసీఆర్ సర్కారుది మూడు పంటల నినాదమైతే.. కాంగ్రెస్ పార్టీది మాత్రం మూడు గంటల నినాదమంటూ దుయ్యబట్టారు. రైతుబంధు తీసుకొచ్చిన కేసీఆర్‌ను విశ్వసిస్తారా లేదా కాంగ్రెస్‌ని నమ్ముతారా ప్రజలు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్తారని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల కుంభకోణం జరిగిందని రాహుల్ గాంధీ చేసిన కామెంట్లను గుర్తు చేససిన కేటీఆర్.. 70 వేల కోట్లతో నిర్మించిన కాళేశ్వరంలో లక్ష కోట్ల కుంభకోణం ఎలా జరిగిందో చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీకి ఎడ్లు, వడ్ల గురించి ఏం తెలుసని ఆయనకు తెలిసింది పబ్ ఒక్కటేనని కీలక కామెంట్ చేశారు.

## మహిళను బలి తీసుకున్న రాకాసి అలలు..

## మమ్మీ అంటూ పిల్లల అరుపులు



రాకాసి అలలు ఓ మహిళను బలి తీసుకున్నాయి. అలల ధాటికి తమ కళ్ల ముందే కొట్టుకుపోయిన తల్లిని చూసి.. మమ్మీ.. మమ్మీ అంటూ పిల్లల అరిచారు. ఈ ఘటన ముంబైలోని బాంద్రా ఫోర్టులో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. ముంబైలోని రబలేకు చెందిన ముకేశ్, జ్యోతి సోనార్ దంపతులు కలిసి తమ పిల్లలతో గత ఆదివారం జుహు చౌపట్టికి వెళ్లారు. అక్కడ అలల ఉధృతి అధికంగా ఉండటంతో బీచ్‌లోకి అధికారులు అనుమతించలేదు. దీంతో వారు బాంద్రా ఫోర్టుకు చేరుకున్నారు. ఇక భార్యాభర్తలిద్దరూ సరదాగా అలలను చూస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. రాళ్లపై కూర్చున్న దంపతులను రాకాసి అలలు సముద్రంలోకి లాగేసుకున్నాయి. భార్యను కాపాడేందుకు ఆమె చీర పట్టుకుని లాగాడు ముకేశ్. కానీ ఆమె అలల ధాటికి కొట్టుకుపోయింది. ముకేశ్‌ను స్థానికులు కాపాడారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని గాలింపులు చేపట్టగా, ఆమె మృతదేహం సోమవారం ఉదయం లభ్యమైంది.

**మమ్మీ.. మమ్మీ అంటూ పిల్లల అరుపులు..**

అయితే తల్లి జ్యోతి అలల ధాటికి కొట్టుకుపోతున్న సమయంలో వారికి సమీపంలో ఉన్న పిల్లలు మమ్మీ మమ్మీ అంటూ అరిచారు. తమ కళ్ల ముందే తల్లి సముద్రంలోకి కొట్టుకుపోవడాన్ని చూసి ఆ పిల్లలు తల్లడిల్లిపోయారు. ముకేశ్, పిల్లలు కన్నీరుమున్నీరుగా విలపించారు.

## భాగ్యలక్ష్మి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



హైదరాబాద్: హైదరాబాద్ పాతబస్తీలోని లాల్‌దర్వాజ సింహవాహిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర కన్నులపండువగా జరుగుతున్నది. తెల్లవారుజాము నుంచి అమ్మవారికి బోనం సమర్పించేందుకు భక్తులు తరలివస్తున్నారు. మహంకాళిని దర్శించుకోవడానికి పెద్దసంఖ్యలో లైన్లలో వేచిఉన్నారు. కాగా, చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారికి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## లాల్‌దర్వాజ సింహవాహిని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి



హైదరాబాద్: లాల్‌దర్వాజ సింహవాహిని మహంకాళి అమ్మవారి బోనాల ( జాతర ఘనంగా జరుగుతున్నది. అమ్మవారికి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు దేవాదాయ శాఖ అధికారులు, అర్చకులు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులు భక్తులకు ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత బోనాల జాతర ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. బోనాలను ప్రభుత్వం అధికార పండుగగా జరుపుతున్నదని వెల్లడించారు. దేవాలయలకు నిధులు ఇచ్చే ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని పేర్కొన్నారు. భక్తులకు అసౌకర్యం లేకుండా ఆలయ కమిటీ మంచి ఏర్పాట్లు చేసిందని చెప్పారు. అమ్మవారి దయ అందరిపై ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా జీవించేలా ఆశీస్సులు కలకాలం కొనసాగాలని మంత్రి ఆకాంక్షించారు.

## ఎన్నికల్లో లబ్ధి కోసమే తెరపైకి యూసీసీ : కాషాయ పార్టీపై ఏఐయూడీఎఫ్ ఫైర్




న్యూఢిల్లీ : ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఆపై వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికలకు ముందు బీజేపీ సరికొత్త అంశాన్ని తెరపైకి తీసుకువస్తోందని ఆల్ ఇండియా యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ పేర్కొంది. ఉమ్మడి పౌరస్మృతి అంశం (యూసీసీ)పై కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా ఏఐయూడీఎఫ్ విమర్శలు గుప్పించింది. కేంద్ర ప్రభుత్వం యూసీసీని ఎలా తీసుకువస్తుందో తనకు అర్థం కావడం లేదని, ఏ అంశం లేకపోవడంతో త్వరలో జరిగే అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికలకు ముందు కాషాయ పార్టీ యూసీసీని ముందకు తెస్తోందని ఏఐయూడీఎఫ్ ప్రధాన కార్యదర్శి అమినుల్ ఇస్లాం ఆరోపించారు. బీజేపీ ముస్లింలను టార్గెట్ చేస్తోందని దుయ్యబట్టారు. తమ పార్టీ యూసీసీకి వ్యతిరేకమని, దీన్ని ఎప్పటికీ తాము వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కూరగాయల ధరల పెరుగుదలపై అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ వ్యాఖ్యలను ఆయన ఖండించారు. రాజకీయ ప్రయోజనాల కోసం కులం, మతం ఆధారంగా బీజేపీ ప్రజలను విభజిస్తోందని మండిపడ్డారు. ఈశాన్య ప్రాంతంలో తనకు అనుకూల పరిస్థితి లేకపోవడంతో వర్గాల మధ్య అంతరం సృష్టించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. కూరగాయల ధరల పెరుగుదలకు మియా ముస్లింలు కారణమని అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ ప్రకటించారని అమినుల్ ఇస్లాం గుర్తుచేశారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి : బోయినపల్లి వినోద్ కుమార్

వరంగల్ : రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ , హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడిత సతీష్‌కుమార్ అన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని ఎల్కతుర్తి మండల కేంద్రంలో రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనానికి , సూరారం గ్రామంలో రూ. కోటి 65 లక్షలతో బ్రిడ్జ్ నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేశారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాలాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించామని పేర్కొన్నారు. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య సాధనే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని వెల్లడించారు. అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతికి, జాతి నిర్మాణానికి అంబేద్కర్ చేసిన కృషిని మరువలేమని అన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణలోనే ఉన్నాయని తెలిపారు. వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు గ్రామాలలో సామాజిక భవనాలను ప్రభుత్వం నిర్మిస్తుందని వివరించారు. హైదరాబాద్ నడిబొడ్డున ప్రపంచంలోనే ఎత్తయిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని సీఎం కేసీఆర్ నెలకొల్పారని, రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరును పెట్టారని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ పల్లెలు ఎంతో వెనుకబాటులో ఉండేవని అన్నారు . ఈ కార్యక్రమంలో



హన్మకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుదీర్ కుమార్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కాదు రేవంతే టార్గెట్

వాదన వినిపించారు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ బలిదేవత అన్న వ్యక్తికే పీసీసీ చీఫ్ పదవి ఇచ్చారని గాంధీ భవన్‌ను గాడ్సేకు అప్పగించి తన అంతానికి కాంగ్రెస్ వీలునామా రాసుకుందని అన్నారు. ఇది కాంగ్రెస్ అమాయకత్వమో, ఆత్మహత్యా సదృశ్యమో తేల్చుకోవాలని సలహా ఇచ్చారు. అంటే రేవంత్ రెడ్డిని తప్పించాలని కేటీఆర్ సలహా అని ప్రత్యేకంగా చెప్పాల్సినపని లేదు. కేసీఆర్ మూడు రోజుల బర్త్ డే వేడుకలు నిర్వహించినప్పుడు రేవంత్ చేసిన విమర్శలైప రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీకి ట్యాగ్ చేస్తూ కేటీఆర్ ట్వీట్ చేశారు. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కేసీఆర్ చావును కోరుకుంటున్నారని. ఇలాంటి వారితోనే కాంగ్రెస్ నడిపేది అన్నట్లుగా ట్వీట్ చేశారు.

### వేరే వ్యక్తి పీసీసీ చీఫ్ గా ఉండాలని బీఆర్ఎస్ కోరుకుంటోందా.?

నిజానికి బీఆర్ఎస్ పెద్దలు తమకు ఎదురు నిలుస్తున్న నేతలపై ఇలాంటి వ్యూహమే అమలు చేస్తున్నారు. బీజేపీ చీప్ గా బండి సంజయ్ బీఆర్ఎస్ పెద్దలకు కంట్లో నలుసులా తయారయ్యారు. ఆయనపై చివరికి పేపర్ లీకేజీ కేసు కూడా పెట్టారు. ఎన్ని సార్లు అరెస్ట్ చేశారో లెక్క లేదు చివరికి ఆయన వల్ల పార్టీకి నష్టం జరుగుతుందన్న అభిప్రాయాన్ని కల్పించారని చివరికి బండి సంజయ్ ను తప్పించారని రాజకీయవర్గాలంటున్నాయి. ఇది బీజేపీకి సెట్ బ్యాక్‌గా మారింది. రేవంత్ రెడ్డి విషయంలో మాత్రం ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. మరి బీజేపీ హైకమాండ్ లాగ బీఆర్ఎస్ రాజకీయానికి కాంగ్రెస్ పడుతందా లేదా అన్నది ముందు ముందు చూడాల్సి ఉంది. రాజకీయం అంటే ఎదురునిలబడి కొట్లాడటం కాదు ఎదుటి సైన్యంలో కీలకమైన వ్యక్తుల్ని నేతల్ని వారితోనే అస్త్రసన్యాసం చేయించడం అనే వ్యూహం కూడా ఒకటి. ఇప్పుడు బీఆర్ఎస్, కేటీఆర్ అదే చేస్తున్నారని రాజకీయవర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# ఢిల్లీ ఆర్డినెన్స్‌ను వ్యతిరేకించిన కాంగ్రెస్

ఆప్ కూడా పాల్గొంటుందనే భావిస్తున్నాం. ఆర్డినెన్స్ విషయానికి వస్తే తమ వైఖరి స్పష్టంగా ఉన్నది. ఆ ఆర్డినెన్స్‌కు తాము మద్దతిచ్చేది లేదు' అని చెప్పారు. దీంతో ఢిల్లీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్‌ను వ్యతిరేకిస్తున్నట్టు కాంగ్రెస్ చెప్పింది. ఈ వ్యాఖ్యలపై ఆప్ స్పందించింది. ఢిల్లీ ఆర్డినెన్స్‌ను కాంగ్రెస్ వ్యతిరేకిస్తున్నట్టు స్పష్టంగా వెల్లడించిందని ఆప్ ఎంపీ రాఘవ్ చద్దా ట్వీట్ చేశారు.నేడు, రేపు బెంగళూరు వేదికగా జరిగే విపక్ష పార్టీల సమావేశానికి ఆమ్ ఆద్మీ పార్టీ హాజరుకానున్నట్లు ఆ పార్టీ నేత రాఘవ్ చద్దా తెలిపారు. ఢిల్లీ లో గ్రూప్-ఏ అధికారుల నియామకాలు, బదిలీల కోసం ప్రత్యేకంగా ఓ అథారిటీని ఏర్పాటు చేస్తూ కేంద్రం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ కు మద్దతు ఇవ్వబోమని కాంగ్రెస్ ప్రకటించిన తర్వాత ఆప్ ఈ మేరకు నిర్ణయాన్ని వెల్లడించింది. కాంగ్రెస్ ప్రకటన వెలువడిన తర్వాత.. ఆమ్ ఆద్మీ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం నిర్వహించింది. ఈ భేటీ అనంతరం ఆప్ విపక్షాల భేటీలో పాల్గొననున్నట్లు ప్రకటించింది. కాంగ్రెస్ నాయకత్వంలో జరిగే విపక్షాల భేటీకి ఆప్ హాజరు అవుతుందా అని సమావేశానికి ముందు అడిగినప్పుడు రాజకీయ వ్యవహారాల కమిటీ -పీఏసీ తర్వాత మాత్రమే దాని గురించి చెప్పగలమని ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ చెప్పుకొచ్చారు. ఈ సమావేశానికి రాఘవ్ చద్దా, దుర్గేష్ పాఠక్, గోపాల్ రాయ్ సహా పలువురు అగ్రనేతలు హాజరు అయ్యారు.

# బోనమెత్తిన భాగ్యనగరం

కేటాయించిందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. కుల మతాలకు అతీతంగా ఐక్యతతో బోనాల ఉత్సవాలు చేసుకోవాలన్నారు. రాజకీయాలకు అతీతంగా బోనాల జాతర కొనసాగుతుందన్నారు. ప్రశాంతంగా బోనాల జాతర జరుపుకోవాలన్నారు. ప్రముఖ ఆలయాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు భద్రతను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈసారి మంచి వర్షాలు పడాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. అమ్మవారి చల్లని ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రంలో సుభిక్షంగా ఉంటుందని మంత్రి తలసాని చెప్పారు.హర్యానా గవర్నర్ బండా దత్తారు దత్తాత్రేయ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని దత్తాత్రేయ సూచించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని అన్నారు. భారత మాజీ క్రికెటర్ మిథాలీ రాజ్ కూడా అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నారు. అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. బీజేపీ నేత డాక్టర్ కే లక్ష్మణ్ తన కుటుంబసభ్యులతో కలిసి కట్ట మైసమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. మరోవైపు, రాజ్‌భవన్‌లోనూ ఆదివారం బోనాలు ఘనంగా జరిగాయి. తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, రాజ్ భవన్ సిబ్బంది రాజ్‌భవన్ లోని నల్ల పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారు. దేశ ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని ఆమె అన్నారు. రాష్ట్ర ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అధికారికంగా బోనాల ఉత్సవాలకు తనను ఆహ్వానించలేదని గవర్నర్ తెలిపారు. అందుకే రాజ్‌భవన్‌లోనే వేడుకలు చేసుకున్నట్లు తెలిపారు.కాగా, హైదరాబాద్ నగరంలోని ప్రముఖ ఆలయాల్లో అమ్మవార్లకు ప్రజలతోపాటు సినీ రాజకీయ క్రీడా ప్రముఖులు కూడా బోనాలు సమర్పించారు. బీజేపీ నేత, ప్రముఖ సినీ నటి విజయశాంతి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కాగా, ఆదివారం బోనాల అనంతరం నేడు ఘటాలు, ఫలహారం, బండ్ల ఊరేగింపుతో పండగ ముగియనుంది.

# 'సురక్ష' ప్రజల పాలిట శని

కందుకూరును అభివృద్ధి చేసింది టీడీపీ అని లోకేశ్ స్పష్టం చేశారు. ఇవాళ జనసందోహంతో ప్రకాశం పోటెత్తింది జనం లేరన్నారు ప్రభంజనం చూసి వైసీపీ వాళ్లు ప్యాంట్లు తడుపుకుంటున్నారని ఎద్దేవా చేశారు. యువగళం దెబ్బకి వైసీపీ ప్యాకప్ ఖాయమని అన్నారు. తన ప్రసంగంలో సీఎం జగన్ ను టార్గెట్ చేస్తూ తీవ్ర విమర్శలు గుప్పించారు.

### జగన్ ప్రతి స్కీం వెనకా ఒక స్కాం ఉంటుంది

సురక్ష అనగానే నాకు డౌట్ వచ్చింది. అది సురక్ష కాదు ప్రజల పాలిట శని అని మాజీ మంత్రి పేర్ని నాని గారే తేల్చేశారు. గజదొంగ జగన్ ఇప్పుడు డేటా దొంగ అవతారం కూడా ఎత్తాడు. క్యాబినెట్ సమావేశం రోజు మాజీ మంత్రి పేర్ని నాని సచివాలయానికి వచ్చారు. అక్కడ ఉన్న మీడియా మిత్రులతో మాట్లాడారు. ఆ సందర్భంలో మీడియా మిత్రులు సురక్ష కార్యక్రమంలో వాలంటీర్లు వ్యక్తిగత సమాచారం సేకరిస్తున్నారు, ఫింగర్ ప్రింట్ తో పాటు, ఏ పార్టీకి చెందిన వారు? సాక్షికి అనుకూలమా? కాదా అనే వివరాలు కూడా సేకరిస్తున్నారు అని చెప్పారు. పాపం ఆయన "నో నో" అలా జరిగే ప్రసక్తే లేదు అంటూ వాలంటీర్ వాసుకు కాల్ కొట్టి లైవ్ లో నిరూపిస్తా అన్నాడు. ఫోన్ చేసి వాలంటీర్ ని మీరు పార్టీ వివరాలు, వ్యక్తిగత వివరాలు అడుగుతున్నారా? ఫింగర్ ప్రింట్ తీసుకుంటున్నారా? అని అడిగారు. వెంటనే ఆ వాలంటీర్ అవును సార్ ఫింగర్ ప్రింట్ తీసుకుంటున్నాం, సాక్షికి , వైసీపీకి అనుకూలమా కాదా అని కూడా వివరాలు సేకరిస్తున్నాం అని చెప్పేశాడు. పాపం ఆ పిల్లాడికి ఆ ఫోన్ స్పీకర్ లో ఉందని తెలియదు. మీడియా వాళ్లు పక్కనే ఉండడంతో ఈయన ఫోన్ కట్ చేయలేదు. ఆ విధంగా దొరికిపోయారు.

### ఉమ్మడి ప్రకాశం జిల్లాను గుండెల్లో పెట్టుకుంటాం

ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలు 2019లో టీడీపీ గౌరవాన్ని నిలబెట్టారు. 4 సీట్లు గెలిపించారు. 2024లో అధికారంలోకి వచ్చిన వెంటనే ఉమ్మడి ప్రకాశం జిల్లాని గుండెల్లో పెట్టుకొని అభివృద్ధి చేస్తాం. 2019 లో వైసీపీ 8 సీట్లు గెలిచింది. టీడీపీ ఎమ్మెల్యేని కూడా పార్టీలో చేర్చుకున్నారు. మొత్తం 9 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు అంటే జిల్లా ఎలా అభివృద్ధి చెందాలి? అభివృద్ధిలో దూసుకెళ్ళాలి... నంబర్ 1 గా ఉండాలి. కానీ, ఉమ్మడి ప్రకాశం జిల్లాకి జగన్ పీకింది ఏంటి?వెలిగొండ ప్రాజెక్ట్ పనులు ఏడాదిలో పూర్తి చేస్తా అన్నాడు. పూర్తి చేశాడా? ఆరుసార్లు తేదీలు మార్చాడు. నడికుడి - కాళహస్తి రైల్వే పనులు పూర్తి అయ్యాయా? నేషనల్ ఇండస్ట్రియల్ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్ ఏర్పాటు కోసం టీడీపీ హయాంలో భూసేకరణ చేశాం. ఆ ప్రాజెక్ట్ వెళ్లిపోయింది. రాయల్టీ, కరెంట్ ఛార్జీలు, పన్నులు పెంచి గ్రానైట్ పరిశ్రమను దెబ్బతీశాడు. గుండ్లకమ్మ ప్రాజెక్టును నాశనం చేశాడు. గేటు కొట్టుకుపోయింది. ప్రాజెక్టులోని నీరు మొత్తం ఖాళీ చేశారు. జగన్ అసమర్ధత కారణంగా గుండ్లకమ్మ ప్రాజెక్టు ప్రమాదంలో పడింది.

### కందుకూరులో పసుపు జెండా ఎగిరి 25 ఏళ్లయింది

కందుకూరుని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తారని మీరు వైసీపీని గెలిపించారు. కందుకూరులో అభివృద్ధి అడ్రస్ లేకుండా పోయింది. కందుకూరుకి జగన్ అనేక హామీలు ఇచ్చాడు. రాళ్లపాడు ప్రాజెక్టు ఎడమ కాలువ అభివృద్ధి చేస్తామని చెప్పి చెయ్యలేదు. కందుకూరుకు బైపాస్ నిర్మాణం చేస్తామని చెప్పి చెయ్యలేదు.

ఉలవపాడు మామిడి రైతులకి అనేక హామీలు ఇచ్చాడు. ఒక్కటీ నిలబెట్టుకోలేదు. ఇచ్చిన హామీలు ఎందుకు నిలబెట్టుకోలేదు అని ఎమ్మెల్యే గారు కనీసం ప్రశ్నించలేదు. కందుకూరులో పసుపు జెండా ఎగిరి 25 ఏళ్లు అయ్యింది. కందుకూరులో టీడీపీని గెలిపించండి. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలుపుతాం. రామాయపట్నం పోర్ట్ పూర్తి చేస్తాం. పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. పేపర్ మిల్ పరిశ్రమ ఏర్పాటు చేసి సుబాబుల్, జామాయిల్ రైతులను ఆదుకుంటాం. రాళ్లపాడు ప్రాజెక్టును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం. మామిడి, సపోటా రైతులు పడుతున్న కష్టాలు నాకు తెలుసు. మార్కెటింగ్ అవకాశంతో పాటు గిట్టుబాటు ధర వచ్చేలా చేస్తాం.

### ప్రతి కార్యకర్త సహకారం వల్లే

# పార్టీ బలోపేతం సాధ్యం

రాజకీయంగా వేసే అడుగులపైనా ఆలోచించాలన్నారు. ఎన్నికలకు ఇంకా ఐదారు నెలల సమయమే ఉందని, అన్ని స్థాయిల్లోని కమిటీలను బలోపేతం చేసుకోవాల్సి ఉంటుందని పురందేశ్వరి సూచించారు. మద్యం అమ్మకాల్లో పెద్ద ఎత్తున కుంభకోణం జరుగుతోందని ఆరోపించారు. యాప్ నొక్కితే చాలు పోలీసులొచ్చేస్తారని సీఎం జగన్ చెప్పారు.. కానీ అలా జరుగుతోందా అని ప్రశ్నించారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావడం లేదని వచ్చిన పరిశ్రమలు ఉండడం లేదని, లూలూ, జాకీ వంటి కంపెనీలు పక్క రాష్ట్రాలకు తరలి వెళ్లిపోయాయన్నారు. రాష్ట్రంలో ఇసుక దందా భారీ ఎత్తున జరుగుతోందని ఆరోపించారు. సుప్రీం కోర్టు కూడా ఇసుక తవ్వకాలు ఆపాలని ఆదేశించిందన్నారు. ఇసుక మాఫియా వల్ల పేదల జీవితాలు రోడ్డున పడ్డాయని, భవన నిర్మాణ కార్మికులకు పనుల్లేవని, ఇసుక మాఫియాతో నేతలు జేబులు నింపుకోవడమే కాదు పేదల జీవితాలు ఛిద్రమవుతున్నాయని వ్యాఖ్యానించారు. ప్రజల సమస్యలపై పోరాడితేనే ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతామన్నారు. కేంద్ర నిధులను పక్క దోవ పట్టిస్తోందని ఏపీ ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నం అయిందని పురంధేశ్వరి పేర్కొన్నారు.

# పిచ్చోడి చేతిలో రాయిలా కాంగ్రెస్

జహీరాబాద్, సంగారెడ్డి జిల్లాలకు చెందిన పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి పిచ్చోడి చేతిలో రాయిలా మారిందన్నారు.పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఎకరానికి 3 గంటలు కరెంట్ చాలంటున్నారని.. వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు నాయుడికి రేవంత్ అసలైన వారసుడిగా మారారంటూ హరీశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ ఎమ్మెల్యేగా వున్నప్పుడు ఉచిత కరెంట్ ఉత్త కరెంట్ అన్నారని మంత్రి గుర్తుచేశారు. కరెంట్ ఎవరి పాలనలో బాగుందని హరీశ్ రావు ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో అద్భుతమైన పంటలు పండుతున్నాయని రైతులకు 3 గంటలు కరెంటు కావాలో, 24 గంటలు కావాలో తెలియదా అని మంత్రి వ్యాఖ్యానించారు. తొలి నుంచి తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకమేనని హైదరాబాద్ స్టేట్‌ను ఏపీలో కలిపింది కాంగ్రెస్సేనని, తెలంగాణను ముంచేసే పోలవరానికి కారణం కాంగ్రెస్సేనని హరీశ్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అభివృద్ధిని అడ్డుకునేలా కాంగ్రెస్ నేతలు కోర్టుల్లో కేసులు వేస్తున్నారని భూసేకరణ జరగకుండా అడ్డుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ మోడల్ కావాలని పొరుగున వున్న మహారాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని కేసీఆర్ ఎక్కడ పోటీ చేసినా ప్రజలు గెలిపించుకుంటారని హరీశ్ రావు ధీమా వ్యక్తం చేశారు.

## బోనాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానం పంపలేదు

చెప్పారు. నల్లపోచమ్మ అమ్మవారికి తమిళిసై బోనం సమర్పించి వడి బియ్యం పోశారు. బోనం సమర్పించడంలో మహిళా సిబ్బంది ఆమెకు సహకరించారు.రాజ్ భవన్ లో బోనాలు నిర్వహించిన సందర్భంగా తమిళి సై మాట్లాడుతూ తెలంగాణ ప్రజలందరికీ బోనాల శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని గవర్నర్ తమిళిసై ఆకాంక్షించారు. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా ప్రజలు వేడుక జరుపుకుటున్నారని అన్నారు. అమ్మవారు రాష్ట్ర ప్రజలని చల్లగా చూడాలని కోరుకున్నట్లు గవర్నర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తనను బోనాలకు ఆహ్వానించకున్నా ఏ సమస్య లేదని, రాజ్ భవన్ కుటుంబసభ్యులతో వేడుక జరుపుకున్నానని చెప్పారు. భారతదేశ ప్రతిష్ట అయిన చంద్రయాన్-3ను విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేత్తలకు ఆమె అభినందనలు తెలిపారు.

## ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు ఐఎండీ వర్ష సూచన

భారీ వర్షాలు. జులై 16 నుంచి 20 వరకు- కోస్తాంధ్ర, యానాం ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు. జులై 16 నుంచి 17 వరకు- తెలంగాణలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు. కాగా, గడచిన 24 గంటల్లో తెలంగాణలోని మంచిర్యాల జిల్లా కొత్తపల్లెలో 11 సెంమీ, చెన్నూరులో 6 సెంమీ వర్షపాతం నమోదైంది.

# వేగం పెంచిన పవన్ కళ్యాణ్

వారాహి యాత్రలో వైసీపీ నేతల్ని కాదు సీఎం జగన్ మోహన్ రెడ్డినే టార్గెట్ చేశారు. మరోవైపు పార్టీలో చేరికలపై సైతం పవన్ ఫోకస్ చేస్తున్నారు. విశాఖ వైసీపీ జిల్లా అధ్యక్షుడు అధికార పార్టీని వీడి జనసేనలో చేరాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు కొత్త ఇంఛార్జిలను నియమిస్తూ జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకున్నారు. ఏపీలో ఎన్నికలకు మరో ఏడాది కూడా సమయం లేదు. ప్రధాన పార్టీలన్నీ సీట్ల సర్దుబాటు మొదలుపెట్టాయి. మరోవైపు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వేగం పెంచారు. ఇప్పటికే వారాహి విజయయాత్ర తొలి విడత పూర్తి చేశారు. ప్రస్తుతం రెండో విడత విడత వారాహి యాత్రలో వైసీపీ నేతల్ని కాదు సీఎం జగన్ మోహన్ రెడ్డినే టార్గెట్ చేశారు. మరోవైపు పార్టీలో చేరికలపై సైతం పవన్ ఫోకస్ చేస్తున్నారు. విశాఖ వైసీపీ జిల్లా అధ్యక్షుడు అధికార పార్టీని వీడి జనసేనలో చేరాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు కొత్త ఇంఛార్జిలను నియమిస్తూ జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకున్నారు.

### లిఫ్ట్‌లో పది గంటలు చిక్కుకున్న పది మంది..

# రక్షించిన ఫైర్ సిబ్బంది

న్యూఢిల్లీ: నైట్ క్లబ్ నుంచి తిరిగి వెళ్తున్న పది మంది లిఫ్ట్‌లో చిక్కుకున్నారు . లిఫ్ట్ డోర్ తెరుచుకోకపోవడంతో సుమారు పది గంటల వరకు అందులో ఉండిపోయారు. గాలి అందక ఉక్కిరిబిక్కిరి అయ్యారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది వెంటనే ఆ క్లబ్‌కు చేరుకున్నారు. లిఫ్ట్‌లో చిక్కుకున్న వారిని సురక్షితంగా కాపాడారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. ఐదు మంది పురుషులు, ఐదుగురు మహిళలు శనివారం రాత్రి సౌత్ ఎక్స్‌టెన్షన్ ప్రాంతంలోని కోడ్ క్లబ్‌లో లేట్ నైట్ పార్టీ జరుపుకున్నారు. అర్ధరాత్రి దాటిన తర్వాత క్లబ్ నుంచి తిరిగి వెళ్లేందుకు లిఫ్ట్ ఎక్కారు. అయితే అది మొదటి అంతస్తు వద్ద ఆగిపోయింది. విషయం తెలుసుకున్న క్లబ్ సిబ్బంది లిఫ్ట్ డోర్‌ను తెరిచేందుకు ప్రయత్నించారు. ఫలితం లేకపోవడంతో లిఫ్ట్ నిర్వహణ సిబ్బందికి ఫోన్ చేశారు. రాత్రి వేళ కావడంతో వారు స్పందించలేదు. కాగా, పలు గంటలపాటు లిఫ్ట్‌లో చిక్కుకున్న పది మంది ఆందోళన చెందారు. ఊపిరి అందక మహిళలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. ఈ నేపథ్యంలో క్లబ్ సిబ్బంది చివరకు ఆదివారం ఉదయం 6.40 గంటలకు పోలీస్ కంట్రోల్ రూమ్‌కు, ఫైర్ సిబ్బందికి ఫోన్ చేశారు. వెంటనే అక్కడకు చేరుకున్న ఫైర్ సిబ్బంది రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. లిఫ్ట్ ఆగిన మొదటి అంతస్తు వద్దకు నిచ్చెన ద్వారా చేసుకున్నారు. అక్కడ ఉన్న పెద్ద అద్దాన్ని పగులగొట్టారు. అనంతరం లిఫ్ట్‌లో చిక్కుకున్న పది మందిని కాపాడారు. నిచ్చెన ద్వారా వారిని కిందకు చేర్చారు. షాక్‌లో ఉన్న వారంతా తమ ఇళ్లకు చేరుకున్నారు. మరోవైపు ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. లేట్ నైట్‌లో కూడా క్లబ్ నిర్వహించేందుకు అనుమతి, ఆ మేరకు లైసెన్స్ ఉందా? లేదా? అన్నది తెలుసుకుంటామని పోలీస్ అధికారి చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే చట్టప్రకారం చర్యలు చేపడతామని అన్నారు.

## దైవ దర్శనానికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదం.. ఇద్దరి మృతి




అమరావతి : ఏపీలోని అన్నమయ్య జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదం లో ఇద్దరు మృత్యువాత పడ్డారు. జిల్లాలోని ఓబులవారిపల్లె మండలం చిన్న ఓరంపాడు వద్ద టాటాఏస్ ట్రాక్టర్ ఢీ కొట్టింది. దీంతో ట్రాక్టర్‌లో ఉన్న నరసింహులు(60), శంకరమ్మ(50) మృతి చెందగా మరో ఐదుగురికి గాయాలయ్యాయి. మృతులు మండలంలోని కటికంవారిపల్లె వాసులుగా గుర్తించారు. వీరంతా మదనపల్లె బోయకొండ గంగమ్మ గుడికి వెళ్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని టాటాఏస్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను , క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.

# అవయవ దానంపై స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి : మంత్రి జగదీష్ రెడ్డి



సూర్యాపేట : అవయవ దానంతో పునర్జన్మ పొందినట్లే నని మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. తాను మరణిస్తూ మరొకరికి పునర్జన్మ ఇవ్వడం అంటే గొప్ప విషయమని ఆయన తెలిపారు. అలాంటి అవయవ దానంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో స్పందన సేవా స్వచ్ఛంద సంస్థ అవయవ శరీర దాతల సంఘం ఆధ్వర్యంలో దివంగత వనమా వెంకట్రామయ్య గుప్తా, గుండా వెంకటప్పయ్య గుప్తా స్మారకార్థం ఏర్పాటు చేసిన సేవాంకిత సంస్మరణ సభకు మంత్రి జముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవయవ దానం కోసం స్పందన స్వచ్ఛంద సంస్థ చేస్తున్న కృషి అభినందనియమని కొనియాడారు. సూర్యాపేటలో బాల భవన్ ఏర్పాటులో దివంగత వనమా వెంకట్రామయ్య పాత్ర విస్మరించలేనిదన్నారు. సూర్యాపేట పట్టణంలో దివంగత వనమా వెంకట్రామయ్య గుప్తా, గుండా వెంకటప్పయ్య గుప్తా చేసిన సేవలకు గుర్తుగా వారి విగ్రహాల ఏర్పాటుతో పాటు ప్రధాన కూడళ్లకు వారి పేర్లను పెట్టనున్నట్లు మంత్రివెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి, డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సోమా భరత్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, రాష్ట్ర బీఆర్ఎస్ కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, ఉప్పల ఆనంద్, బండారు రాజా , రాచర్ల కమలాకర్, గుండా రమేష్, కోటయ్య, పిచ్చిరెడ్డి , ఇరిగి కొటేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి ఆశీస్సులతో దేశవాళీ గోజాతుల అభివృద్ధి : డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి



తిరుపతి : దేశవాళీ గోజాతుల సంరక్షణ, అభివృద్ధి కోసం శ్రీ వేంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయంతో కలసి టీటీడీ చేపట్టిన ప్రాజెక్టు సత్ఫలితాలనిస్తోందని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి అన్నారు. ఎస్వీ గో సంరక్షణశాలను సందర్శించిన సందర్భంగా పిండమార్పిడి ద్వారా ఇటీవల జన్మించిన ఆరు సాహివాల్ దూడలను, వసతి కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.దేశీయ గోజాతుల సంరక్షణ, అభివృద్ధి కోసం రెండు సంవత్సరాల క్రితం పశు వైద్య విశ్వవిద్యాలయంతో టీటీడీ ఒప్పందం చేసుకుందన్నారు. ఇందులో భాగంగా ఉత్తర భారతదేశం నుంచి సాహివాల్ , కాంక్రేజ్, ఘిర్ లాంటి మేలు జాతి గోవులను తీసుకుని వచ్చి ప్రత్యేక సాంకేతికతతో పిండమార్పిడి చేసి దేశీయ గోజాతుల అభివృద్ధికి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఈ సాంకేతిక పరిజ్ఞానంతో 90 శాతం ఆడ దూడలే జన్మిస్తాయని చెప్పారు. ప్రస్తుతం జన్మించిన ఆరు దూడల్లో ఒకటి మాత్రమే మగ దూడ జన్మించిందన్నారు. సరోగసీ విధానం ద్వారా గర్భం దాల్చిన మరో 13 ఆవులు త్వరలో దూడలకు జన్మనివ్వబోతున్నాయన్నారు. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి దేశీయ పాలతో కైంకర్యాలు, ప్రసాదాలు తయారు చేయడానికి కూడా చేపట్టిన ఈ ప్రయోగం స్వామి వారి ఆశీస్సులతో సత్ఫలితాలనిస్తోందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అంతకుముందు ఆయన తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు.

## పామును పట్టుకుని ఇంట్లోకి తెచ్చేందుకు బాలుడు యత్నం.. తర్వాత ఏం జరిగిందంటే?



న్యూఢిల్లీ: చిన్నారుల చేష్టలు వింతగా ఉంటాయి. భయమంటే తెలియని పిల్లలు సాహసాలు చేస్తుంటారు. అలాంటి ఒక బుడతడు ఏకంగా పాముతో ఆడుకున్నాడు దానిని చేతితో పట్టుకుని ఇంటి లోపలకు తెచ్చేందుకు ప్రయత్నించాడు. ఇది చూసి కుటుంబ సభ్యులు భయపడిపోయారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఒక బాలుడు పామును పట్టుకుని ఇంట్లోకి తీసుకురావడానికి ప్రయత్నించాడు. దీనిని చూసి ఆ ఇంట్లోని పెద్దలు షాక్ అయ్యారు. నేలపై కూర్చొన్న వారు ఒక్కసారిగా పైకి లేచి దూరంగా వెళ్లారు. అలాగే పామును లోపలకు తీసుకురావద్దని, బయటకు తీసుకెళ్లాలంటూ బాలుడికి సైగలు చేశారు. ఇంతలో ఒక వ్యక్తి ఆ బాలుడి మరో చేయి పట్టుకుని పాముతో సహా ఇంటి బయటకు తీసుకెళ్లాడు. కాగా, ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. సుమారు 1.5 కోట్ల వ్యూస్ వచ్చాయి. ఆరు లక్షల మందికిపైగా దీనిని లైక్ చేశారు. నెటిజన్లు పలు కామెంట్లు కూడా చేశారు. ఆ ఇంటి పెద్దల నిర్లక్ష్యాన్ని కొందరు విమర్శించారు. మాజీ ప్రియురాలిని తొలిసారి కుటుంబ సభ్యులకు పరిచయం చేసిన సంఘటన గుర్తుకు వచ్చిందని ఒకరు చమత్కరించారు. జంగిల్ బుక్ విలేజ్ బుక్‌గా మారిందని ఒకరు, యంగ్ మోగ్లీ చివరకు గ్రామానికి తిరిగి వచ్చాడని మరొకరు వ్యాఖ్యానించారు. పాము పెయిడ్ యాక్టర్‌గా మారిందని ఒక వ్యక్తి కామెంట్ చేశాడు.

## అమెజాన్ ప్రైమ్ డే సేల్‌లో ఐఫోన్ 14పై హాట్ డీల్స్

న్యూఢిల్లీ : లేటెస్ట్ స్మార్ట్‌ఫోన్లలో ఐఫోన్ 14 హాట్ డివైజ్‌గా ఆకట్టుకుంటోంది. అమెజాన్ ప్రైమ్ డే సేల్ ఈవెంట్ జరుగుతుండగా ఈ సేల్‌లో యాపిల్ ఐఫోన్ 14పై భారీ డిస్కౌంట్లు, హాట్ డీల్స్ అందుబాటులో ఉన్నాయి. ఈనెల 15, 16న అమెజాన్ ప్రైమ్ డే సేల్ సాగుతుండగా ఈ సేల్‌లో ఐఫోన్ 14 రూ. 67,000లోపు ధరకే లభిస్తోంది. ఈ హాట్ డివైజ్ ధర రూ. 79,900 కాగా అమెజాన్ సేల్‌లో భాగంగా ఈ స్మార్ట్‌ఫోన్ రూ. 66,999కే సొంతమవుతోంది. 128జీబీ వేరియంట్ ఈ ధరలో లభిస్తుండగా ఈ వేరియంట్ మిడ్‌నైట్, స్టార్‌లైట్, బ్లూ కలర్స్ ఈ ధరలో అందుబాటులో ఉన్నాయి. ఇక ఇదే వేరియంట్ పర్పుల్ కలర్ డివైజ్ ధర కొంచెం అధికంగా రూ. 67,499కి లభిస్తోంది. ఇక 236 జీబీ మోడల్ అన్ని కలర్స్‌లో రూ. 77,999కి లభిస్తుండగా 512జీబీ రూ. 95,999 పలుకుతోంది. ఐఫోన్ 14 ప్రొ కూడా డిస్కౌంట్ ధరతో లభిస్తోంది. ఈ స్మార్ట్‌ఫోన్ 128జీబీ స్టోరేజ్ వేరియంట్ 9 శాతం డిస్కౌంట్‌పై రూ. 1.17,999కి లభిస్తుండగా, 256జీబీ వేరియంట్ రూ. 1,34,990కి అందుబాటులో ఉంది. ఇక ఈ ఏడాది సెప్టెంబర్‌లో లాంచ్ అవుతుందని భావిస్తున్న లేటెస్ట్ యాపిల్ ఫోన్ ఐఫోన్ 15పై అంచనాలు మిన్నంటాయి. ఈ సిరీస్‌లో అన్ని ఫోన్లు డైనమిక్ ఐలండ్ నాచ్ ఫీచర్‌తో పాటు టైప్-సీ చార్జింగ్‌ను సపోర్ట్ చేస్తాయని టెక్ నిపుణులు చెబుతున్నారు.



## వైష్ణవి చైతన్య తొలి పారితోషికం ఎంతో తెలుసా?

ప్రస్తుతం టాలీవుడ్ యూత్ జపిస్తున్న మంత్రం వైష్ణవి చైతన్య. రెండు రోజుల కిందట రిలీజైన బేబి సినిమాలో తన పర్‌ఫార్మెన్స్‌తో అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. సినిమా చూసిన ప్రతీ ఒక్కరు వైష్ణవి క్యారెక్టర్‌ను బండ బూతులు తిడుతున్నారు. అంటే నెగెటీవ్ క్యారెక్టర్‌లో ఏ లెవల్ పర్‌ఫార్మెన్స్ ఇచ్చిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. డెబ్యూ సినిమాలోనే అన్నన్ని వేరేయేషన్లు చూపించడం మాములు విషయం కాదు. ఒక తెలుగు హీరోయిన్‌కు తొలి సినిమాతోనే ఈ రేంజ్ గుర్తింపు రావడం ఈ మధ్య కాలంలో ఎప్పుడూ చూడలేదు. ఖచ్చితంగా ది బెస్ట్ డెబ్యూ పర్‌ఫార్మెన్స్‌లలో వైష్ణవి చైతన్య నటన ఒకటిగా నిలుస్తుందనడంలో సందేహమే లేదు.వైష్ణవి చైతన్య గురించి వెండితెరపై సినిమాలు చూసేవారికి పెద్దగా పరిచయం లేదు కానీ.. టిక్ టాక్ వీడియోలు, యూట్యూబ్ షార్ట్ ఫిలింస్ చూసే వారికి ఈమె సుపరిచితురాలే. ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ డెవలపర్ వెబ్ సిరీస్‌తో మంచి పాపులారిటీ తెచ్చుకుంది. అల వైకుంఠపురం, టక్ జగదీష్, వరుడు కావలెను వంటి పలు సినిమాల్లో ఈ అమ్మడు కీలకపాత్రలు చేసింది. ఇక ఇదిలా ఉంటే తాజాగా ఈమె తన తొలి సంపాదన గురించి అభిమానులతో పంచుకుని అందరిని షాక్‌కు గురిచేసింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో వైష్ణవి తన తొలి పారితోషికం రూ.700 అని చెప్పింది. ఒక ఈవెంట్ కోసం డ్యాన్స్ చేసే అవకాశం రాగా.. రోజంతా చాలా కష్టపడి డ్యాన్స్ చేస్తే ఏడొందల రూపాయలు ఇచ్చారని వైష్ణవి చెప్పింది. కానీ ఇప్పుడు ఎంత సంపాదించినా ఆ ఏడొందలే తనకు చాలా స్పెషల్ అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ బ్యూటీకు అవకాశాలు క్యూ కడతున్నాయని సమాచారం.

బేబి సినిమాలో ఆమె పర్‌ఫార్మెన్స్ చూసి చాలా మంది దర్శక, నిర్మాతలు అమెను అప్రోచ్ అవుతున్నారని ఇన్‌సైడ్ టాక్.



## ఉప్పెనలా ఫాలోయింగ్.. కృతిశెట్టికి నెటిజన్లు ఫిదా

ఉప్పెన సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై మాయ చేసింది ముంబై బ్యూటీ కృతిశెట్టి . ఈ చిత్రంలో బేబమ్మ పాత్రలో క్యూట్ క్యూట్‌గా మెరిసి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది. సినిమా సినిమాకు పర్‌ఫార్మెన్స్ డోస్ పెంచుకుంటూ.. అదే రేంజ్‌లో ఫాలోవర్లను కూడా సంపాదించుకుంది. సోషల్ మీడియాలో ఈ భామ తక్కువ టైంలోనే అరుదైన మైల్‌స్టోన్ చేరుకుంది. కృతిశెట్టి ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్ల సంఖ్య 6 మిలియన్లకు చేరుకుంది. తనపై అమితమైన చూపిస్తూ.. తన ప్రయాణానికి మద్దతు అందిస్తున్న అభిమానులకు ధన్యవాదాలు తెలియజేసింది కృతిశెట్టి. 2021లో ఉప్పెన సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన కృతిశెట్టి.. కేవలం రెండేళ్ల టైంలోనే 6 మిలియన్ల ఫాలోవర్లను సంపాదించుకుని టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఈ ఏడాది వెంకట్ ప్రభు దర్శకత్వంలో తెలుగు, తమిళ భాషల్లో తెరకెక్కిన కస్టడీ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది కృతిశెట్టి. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. కృతిశెట్టి ప్రస్తుతం తమిళంలో జయం రవితో కలిసి సినిమాలో నటిస్తోంది. మలయాళంలో మరో సినిమా చేస్తోంది. ఈ రెండు సినిమాలతో ఓ వైపు మాలీవుడ్, మరోవైపు కోలీవుడ్‌లో కూడా పాగా వేసేందుకు రెడీ అయినట్టు చెప్పకనే చెబుతోంది.

### జగపతి బాబు మేయిన్ విలన్ కాదా?..

## సలార్‌పై క్రేజీ అప్‌డేట్

పది రోజుల ముందు రిలీజైన సలార్ టీజర్ యూట్యూబ్‌లో సంచలనాలు సృష్టించింది. ఇరవై నాలుగ్గంటల్లో 83 మిలియన్‌లకు పైగా వ్యూస్‌ను రాబట్టి ఇండియాలో హైయెస్ట్ వ్యూవుడ్ టీజర్‌గా సరికొత్త రికార్డు నెలకొల్పింది. కోడికూత వినకముందే సలార్ ఊచకోతను చూపించి ప్రభాస్ అభిమానులను ఆనందపు అంచుల్లో నిలబెట్టాడు ప్రశాంత్ నీల్. జురాసిక్ పార్కులో డైనోసర్ ముందు ఏదైనా దిగదుడుపే అన్న రేంజ్‌లో ప్రభాస్‌కు ఎలివేషన్ ఇవ్వడం వేరే లెవల్. ఒక్క టీజర్‌తో యావత్ సినీ అభిమానుల్లో తిరుగులేని అంచనాలు క్రియేట్ అయ్యాయి. ఎప్పుడెప్పుడు సినిమా వస్తుందా అని ప్రభాస్ అభిమానులు కళ్లల్లో వత్తులు వేసుకుని మరీ చూస్తున్నారు. ఇక ఇదిలా ఉంటే తాజాగా జగపతి బాబు సలార్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు.

### మహేశ్ బాబు, విజయ్ దేవరకొండ

## ఎలాంటి వాళ్లో చెప్పిన రష్మిక మంధన్నా



'ఛలో' అంటూ టాలీవుడ్‌లో అడుగుపెట్టిన రష్మిక.. 'ఇంకేం ఇంకేం ఇంకేం కావాలే..' అంటూ 'గీతగోవిందం'లో తన నటనతో ఫిదా చేసింది. 'నువ్వు అమ్మీ అమ్మీ అంటుంటే నీ పెళ్లాన్నై పోయినట్టుందిరా సామీ' అంటూ సీమ యాసలో ఆడిపాడి తెలుగు కుర్రకారు గుండెల్లో గూడు కట్టుకుంది. తన అందం, అభినయంతో టాలీవుడ్‌లో అగ్ర స్థానం దక్కించుకుంది.'పుష్ప- ది రూల్'తో మరోసారి వెండితెరను ఏలేందుకు వస్తున్న కన్నడ మల్లి రష్మిక మందన్న కార్వాన్ ముచ్చట్లు..కర్ణాటక, కొడగు జిల్లా విరాజ్‌పేట్ మాది. కూర్గ్ పబ్లిక్ స్కూల్లో చదివా. ఎంఎస్ రామయ్య కాలేజ్ నుంచి డిగ్రీ పట్టా అందుకున్నా. 'కిరాక్ పార్టీ' అనే కన్నడ సినిమాతో తొలి పరిచయం. గుర్తింపు వచ్చింది 'ఛలో'తోనే. తెలుగువారికి థ్యాంక్స్ చెప్పాల్సిందే.2014లో.. బెంగళూర్ టైమ్స్ మ్యాగజైన్ ప్రచురించిన '25 మోస్ట్ డిజైరబుల్ వుమెన్' జాబితాలో నా పేరు కనిపించింది. చాలా గర్వంగా అనిపించింది. కష్టపడితే ఏ రంగంలో అయినా నంబర్ వన్ కావొచ్చని నమ్ముతాన్నేను. కెరీర్ ఆరంభంలో మాడలింగ్ చేశాను. 'క్లీన్ అండ్ క్లియర్ ఫ్రెష్ ఫేస్ ఆఫ్ ఇండియా' టైటిల్ కూడా వచ్చింది. ఆచార్య, మాస్టర్ సినిమాల్లో అవకాశం మిస్సయ్యా. అంత పెద్ద స్టార్స్‌తో నటించే ఛాన్స్ రావడం అదృష్టమైతే.. ఆ అవకాశం కోల్పోవడం బాధాకరం. అప్పుడు నేనున్న పరిస్థితి అలాంటిది. డేట్స్ ఖాళీ లేకపోవడంతో మరో దారి లేకపోయింది. గుర్తొచ్చినప్పుడు బాధగా అనిపిస్తుంది. ఏమో.. అంతకంటే గొప్ప అవకాశం రానుందేమో.ప్రేమ, పెళ్లి అనేవి కొన్నిసార్లు విడదీయలేని బంధంగా ముడిపడతాయి. ఒక్కోసారి ముడి వేయలేనంత బలహీనంగానూ ఉంటాయి. అందుకే ఆ విషయాల్లో ఎవరికైనా దూరమైతే పెద్దగా బాధపడకూడదు. లక్ష్యం మీద దృష్టి పెట్టి.. ముందుకు సాగాలి.మహేశ్ బాబు, విజయ్ దేవరకొండ, నాగశౌర్య, అల్లు అర్జున్ తెలుగు సినిమాకు దొరికిన డైమండ్స్. మహేశ్ సైలెంట్‌గా కనిపిస్తారు కానీ.. మాటలు తూటాలే. విజయ్ దేవరకొండ.. పెద్ద ట్రాన్స్‌ఫార్మర్. బన్నీ.. ఏ విషయం లోనూ 'తగ్గేదే లే' అంటాడు.పీరియాడిక్ సినిమాల్లో చేయాలని నా కల. అమాయకంగా కనిపించే పాత్ర కోసం ఎదురుచూస్తున్నా. ఈ రెండు పాత్రలూ వస్తే.. కళ్లు మూసుకొని సైన్ చేస్తా. చిన్నప్పటి నుంచీ ఏ విషయాన్ని అయినా అన్ని కోణాల్లో ఆలోచించడం నాకు అలవాటు. అందుకే.. ఏం మాట్లాడినా ఒకటికి పదిసార్లు బేరీజు వేసుకున్నాకే నోరు విప్పుతాను. ఒకవేళ మాట్లాడేస్తే మాత్రం.. నేరుగా నా మనసులోంచి వచ్చిందని అర్థం. పైకి ఒకటి, లోపల ఒకటి.. నాకు నచ్చదు.

### ఫుల్ యాక్షన్ మూడ్‌లో తారక్..

## దేవర నెక్ట్స్ షెడ్యూల్ వివరాలివే



టాలీవుడ్ మోస్ట్ ఎవెయిటెడ్ కాంబోలో ఒకటి కొరటాల శివజూనియర్ ఎన్టీఆర్ జనతా గారేజ్ లాంటి సూపర్ హిట్ తర్వాత బాక్సాఫీస్‌ను షేక్ చేసేందుకు రెడీ అంటోంది. దేవర టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రం ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. ఎన్టీఆర్ 30 గా వస్తున్న ఈ సినిమాతో బాలీవుడ్ భామ జాన్వీకపూర్ తెలుగు ప్రేక్షకులను పరిచయం కాబోతున్న సంగతి తెలిసిందే. ఎప్పుడూ ఏదో ఒక న్యూస్‌తో అభిమానులను ఖుషీ చేస్తూ వారిలో జోష్ నింపుతోంది దేవర టీం. తాజాగా ఓ ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది.దేవర ఐదో షెడ్యూల్ శనివారంతో పూర్తయినట్టు ఇప్పటికే ఓ అప్‌డేట్ వచ్చింది. తాజాగా నెక్ట్స్ షెడ్యూల్‌కు సంబంధించిన వార్త ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. లేటెస్ట్ సమాచారం ప్రకారం దేవర కొత్త షెడ్యూల్ జులై 18 నుంచి షురూ కానుంది. శంషాబాద్‌లో వేసిన సెట్స్‌లో సోలోమన్ పర్యవేక్షణలో యాక్షన్ సీక్వెన్స్‌ను షూట్ చేయనుంది కొరటాల టీం. ఫిషింగ్ హార్బర్ విలేజ్, పోర్ట్ మాఫియా బ్యాక్ డ్రాప్ చుట్టూ తిరిగే కథాంశంతో తెరకెక్కుతున్న ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్నాడు. ఈ మూవీలో ప్రముఖ మలయాళ నటుడు షైన్ టామ్ చాకో కీలక పాత్రలో నటిస్తున్నట్టు ఇప్పటికే ఓ న్యూస్ తెరపైకి వచ్చింది. దేవర ప్రపంచవ్యాప్తంగా 2024 ఏప్రిల్ 5న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ సంయుక్తంగాఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాయి. మల్టీ లింగ్యువల్ ప్రాజెక్ట్‌గా వస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా పాపులర్ టెక్నీషియన్ రత్నవేల్ పనిచేస్తున్నారు. జనతాగ్యారేజ్ తర్వాత వస్తున్న రెండో సినిమా కావడంతో దేవరపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

### కాజోల్‌పై మండిపడుతున్న షారుఖ్ అభిమానులు..

## కారణం ఏంటంటే?



రెండున్నర దశాబ్దాల క్రితం దిల్‌వాలే దుల్హానియా లే జాయేంగే అనే సినిమా ఇండియాలో నెలకొల్పిన రికార్డులు అంతా ఇంతా కాదు. ఇప్పటికీ ఇండియాలోని ది బెస్ట్ లవ్‌స్టోరీ సినిమాల లిస్ట్ తీస్తే అందులో ఈ మూవీ పేరు మొదటి స్థానంలో ఉంటుంది. అంతలా జనాలకు ఈ సినిమా ఎక్కేసింది. ఒక ఉత్తరాది సినిమాకు దక్షిణాది ప్రేక్షకులు గంటల కొద్ది లైన్‌లో నిలబడి టిక్కెట్‌లు తీసుకోవడం బహుశా ఈ సినిమాకే చెల్లింది. సౌత్‌లోనూ ఈ సినిమా అప్పట్లో రికార్డులు కొల్లగొట్టింది. ముఖ్యంగా షారుఖ్-కాజల్ జోడీకైతే వంద మార్కులు పడ్డాయి. నిజమైన ప్రేమికులు కూడా అలా ఉండరేమో అనే లెవల్లో హిందీలో ఇప్పటికీ బెస్ట్ జోడీ ఎవరంటే టక్కున వీళ్ల పేరే చెప్తారు. అంతలా ఈ జోడి ప్రేక్షకులను కనువిందు చేసింది. ఆ తర్వాత వీళ్ల కాంబినేషన్‌లో వచ్చిన కుచ్ కుచ్ హెూతా హే, కబీ ఖుషీ కబీ ఘమ్ సినిమాలు సైతం బంపర్ హిట్లు సాధించాయి. ఇప్పటికీ షారుఖ్-కాజోల్ చాలా సన్నిహితంగా ఉంటుంటారు. ఇదే విషయాన్ని తాజాగా కాజోల్ ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. షారుఖ్ ఖాన్ తనకు మంచి స్నేహితుడని, మళ్లీ ఆయనతో కలిసి ఓ రొమాంటిక్ సాంగ్ చేయాలనుందని చెప్పింది. ఆ తర్వాత ఇదే ఇంటర్వ్యూలో.. ఇప్పటికిప్పుడు షారుఖ్ మీకు ఎదురైతే, ఆయన్ని మీరేమడుగుతారు అనే ప్రశ్న ఎదురైంది. దానికి కాజోల్.. పఠాన్ నిజమైన కలెక్షన్స్ ఎంతో చెప్పమని అడుగుతానని సరదాగా చెప్పింది. దానికి షారుఖ్ ఫ్యాన్స్ తీవ్ర ఆగ్రహానికి గురవుతున్నారు. పఠాన్ కలెక్షన్‌ల గురించి అలా అనడం కరెక్ట్ కాదని అమెపై మండిపడుతున్నారు. వెయ్యి కోట్లు వచ్చిన మాట నిజం కాదా? అబద్ధం చెప్పాల్సిన అవసరం షారుఖ్‌కు ఏముందని ట్రోల్స్ చేస్తున్నారు. సరదాగా అన్న వ్యాఖ్యలు ఇప్పుడు బాలీవుడ్ నాట సెన్సేషన్ అవుతుంది. దీనిపై మరికొందరు సరదాగా కాజోల్ చేసిన వ్యాఖ్యలకు అంతలా రియాక్ట్ కావడం కరెక్ట్ కాదని అంటున్నారు. మరీ ఈ వివాదం ఎక్కడివరకు దారి తీస్తుందో చూడాలి.

## నాని హాయ్ నాన్న టీం నుంచి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్

టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నాని కాంపౌండ్ నుంచి వస్తున్న నయా ప్రాజెక్ట్ హాయ్ నాన్న నాని 30 గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి డెబ్యూ డైరెక్టర్ శౌర్యువ్ దర్శకత్వం వహిస్తున్నాడు. బాలీవుడ్ భామ, సీతారామం ఫేం మృణాళ్ ఠాకూర్ ఈ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇటీవలే మేకర్స్ హాయ్ నాన్న ఫస్ట్ లుక్‌తోపాటు గ్లింప్స్ ను లాంఛ్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఫిలిం నగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది.హాయ్ నాన్న ఆడియో హక్కులను పాపులర్ మ్యూజిక్ లేబుల్ భారీ మొత్తానికి దక్కించుకున్నట్టు ఇన్‌సైడ్ టాక్. ఈ మూవీలో నాని కూతురి పాత్రలో బేబి కైరా ఖన్నా నటిస్తోంది. ఈ చిత్రాన్ని వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మోహన్ చెరుకూరి , డాక్టర్ విజేందర్ రెడ్డి తీగల, మూర్తి కేఎస్ తెరకెక్కిస్తున్నారు. నా ఫ్రెండ్ యశ్నను కలవండి.. అంటూ మృణాళ్ ఠాకూర్‌ను తన స్నేహితురాలికి పరిచయం చేస్తూ బేబి కైరా చెప్తున్న డైలాగ్స్‌తో షురూ అయిన టైటిల్ గ్లింప్స్.. తండ్రీ కూతుళ్ల అనుబంధం నేపథ్యంలో హార్ట్ టచింగ్ ట్యూన్‌తో సాగుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తోంది.

హాయ్ నాన్న చిత్రానికి మలయాళం కంపోజర్, హృదయం ఫేం హెశమ్ అబ్దుల్ వహబ్ సంగీతం అందిస్తున్నాడు. ఈ మూవీకి ప్రవీణ్ ఆంటోనీ ఎడిటర్ కాగా.. జోతిష్ శంకర్ ప్రొడక్షన్ డిజైనర్‌గా వర్క్ చేస్తున్నాడు. మృణాళ్ ఠాకూర్, నాని, బేబి కైరా మధ్య సాగే ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాగా తెరకెక్కుతున్నట్టు గ్లింప్స్‌తో క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్. ఈ సినిమాకు సను జాన్ వర్గీస్ ఐఎస్‌సీ కెమెరామెన్. జెర్సీ, శ్యామ్ సింగరాయ్ సినిమాల తర్వాత కెమెరామెన్ సను జాన్ వర్గీస్ ఐఎస్‌సీ మరోసారి నానితో చేస్తున్న మూడో సినిమా కావడం విశేషం.

# డబుల్ మార్కెట్లో ట్రబుల్స్ తప్పవా

## - డైరెక్టర్‌కు మార్కెట్ సమస్యలు పట్టవా

- "5"గంటల జాంతో అందరికీ ఇబ్బందులేనా.?
- అరకొర స్టాఫ్ తో నెట్టుకొస్తున్న యార్డు అధికారులు
- అరవెల్స్ అధికంగా వస్తే, ట్రాఫిక్ జామ్ కామనే అంటున్న అధికారులు
- స్టాప్ అవగాహన లోపమే, మార్కెట్లో సమస్య జటిలమా.?
- ఐదేళ్ల క్రితం పంచకళ్యాణిలా పరుగులు తీసిన ఉన్నత శ్రేణి
- గత అధికారుల హయాంలో మూడు పువ్వులు ఆరు కాయలుగా దందా కమిషన్ ఏజెంట్లు
- మూడేళ్ల నుంచి మరుగున వ్యాపారం, అప్పులతో ఆగమాగం





**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** నెలకొకసారి వచ్చే అమావాస్య ముందు బోయిన్పల్లి మార్కెట్లో అందరికీ చుక్కలు కనిపిస్తు న్నాయి.సాధరణంగా ప్రతి నెల వచ్చే అమావాస్య ముందు అరవెల్స్ భారీగా వివిధ రాష్ట్రాల నుంచి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యార్డు కు వస్తాయి.వినియోగదారులు అమావాస్య రోజున మార్కెట్ బంద్ ఉంటుందని కారణంతో కొనుగోలు అధికంగా కొనుగోలు చేస్తారు.ఈ నేపథ్యంలో బోయిన్పల్లి మార్కెట్లో అమావాస్య ముందు డబుల్ మార్కెట్లో ట్రబుల్స్ తప్పవన్న పరిస్థితులు కింది స్థాయి నుంచి ఉన్నత అధికారులు వరకు విషయం తెలిసిందే, గాని అవగాహన లోపమా, అనుభవం లేకనా అర్థం కాని పరిస్థితి నెలకొంటుంది మార్కెట్ యార్డు లో.ఉదయం ఐదు నుంచే నెంబర్ వన్ క్వాలిటీ సరుకు విక్రయాలు మొదలౌతాయి. కాబట్టి అధికారులు, సిబ్బంది కలిసి ఉదయం ఐదు నుంచి అష్టాద్రిగబంధం చేస్తూ, అందరినీ అవస్థలకు గురి చేస్తున్న ట్రాఫిక్ జామ్ ను అధికమించుచ్చో అన్న విషయం మరచి, మార్కెట్ పొరుగు సేవ ఉద్యోగులను, పర్మినెంట్ సిబ్బందిని గాలికి వదిలి, అధికారులు మాత్రం కార్యాలయానికి పరిమితం కావడం నిజంగా దురదృష్టకరం అని అంటున్నారు కమీషన్ ఏజెంట్లు.ఇలాంటి అవగాహన లేని అధికారులు ఇక ముందు మార్కెట్లో ఏవిధమైన సేవలు అందస్తారో అందరికీ అర్థం అవుతుందని ఆవేదనా వ్యక్తం చేస్తున్నారు.గతంలో అంటే ఐదేళ్ల క్రితం ఉన్నత శ్రేణి అధికారిని బోయిన్పల్లి మార్కెట్ మరచిపోలేని విధంగా విధులు నిర్వహించారు.ఉదయం ట్రైడర్స్ కన్న ముందు కార్యదర్శి మార్కెట్లో చెక్కర్లు కొడుతూ సమస్య స్థాయి బట్టి అక్కడిక్కడే చర్యలు తీసుకొని పరిష్కరించే వారు.అదిగాక 1966 వ్యవసాయ చట్టం ప్రకారం ఎవరైనా మార్కెట్ చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడమే కాకుండా నోటీసులు జారీ చేస్తూ, జరిమానా రూపంలో ఫైన్ వేసే వారు.అప్పుడే బోయిన్పల్లి మార్కెట్లో నిబద్ధతతో వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తూ, కమీషన్ ఏజెంట్లు వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా దందా జోరుగా సాగుతుండేదని, మార్కెట్ ఫీజు కూడా అత్యంతధికంగ వసులైన దాఖలాలు లేకపోలేదు.ఇప్పుడు పద్దతి లేని వ్యాపారం, షాపు అలైన్మెంట్ అయిన కమీషన్ ఏజెంట్లు బదులు వారి స్థానంలో చాటగాండ్లు, గుమాస్తాలు, హమాలీలు, అనుభవం లేని ఇతరులు ఇలా ఒకటేంది మరెన్నో చిత్రాలకు వేదికైంది డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్.ఇలా వ్యాపారం చేస్తున్న వ్యక్తులే అధికారులకు అక్షయపాత్ర గా మారడమే కాకుండా వారిని కోటీశ్వరులను చేస్తున్న డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్, డైరెక్టర్ ఆఫ్ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరించడంసరైన విధానం కాదంటున్నారు నిపుణులు.ఇక మార్కెట్ శాఖలో విజిలెన్స్ విభాగం నిద్రావస్థలో ఉందనడానికి బోయిన్పల్లి మార్కెట్లో ఏస్థాయిలో అవినీతి దందా జోరుగా సాగుతున్న ఉలుకు, పలుకు లేని విజిలెన్స్ అధికారులు.మొన్న శుక్రవారం 14 న ఉన్నత శ్రేణి అధికారి ఎల్ శ్రీనివాస్ దీర్ఘకాలిక సెలవులో వెళ్లడంతో, గ్రేడ్"2" స్థాయి అధికారికి బాధ్యతలు అప్పగించారు డైరెక్టర్ లక్ష్మి బాయి.బాధ్యతలు స్వీకరించిన మొట్టమొదటి రోజే ఆదివారం 16న నగరంలో బోనాలు సందర్భంగ గాను,17 నా అమావాస్య ఉండడంతో మార్కెట్ యార్డు ట్రాఫిక్ జామ్ తో అస్తవ్యస్తంగా మారి, భారీ వాహనాలు అష్టాద్రిగబంధం లో ఇరుక్కుపోయిన పట్టించుకునే నాథుడే లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు బోయిన్పల్లి ట్రైడర్స్ . ఇప్పుడేఅధికారుల విధులు ఈవిధంగా ఉంటే భవిష్యత్తుని ఊహించుకుంటేనే భయంగా ఉందంటున్నారు కమీషన్ ఏజెంట్లు. ఇప్పటికైనా సంబంధిత శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మార్కెటింగ్ శాఖ లో కాస్త ఫోకస్ పెడితే రైతులకు, కమీషన్ ఏజెంట్లకు, కొనుగోలు దారులకు న్యాయం చేసినవారు అవుతారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీ పోతలింగన్న ఆలయంలో సందర్శించిన వెంబటి విజయ్ కుమార్





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మహంకాళి పండుగ సందర్భంగా చత్రినాక లోని శ్రీ పోతులియాదన్న 113 వ వార్షిక బోనాల పండుగ సందర్భంగా ప్రజా ప్రశ్న ఎడిటర్ వెంపటి విజయ్ కుమార్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు.

# తిరుమల శ్రీవారికి 2కేజీల బంగారు శంఖం



తిరుమల (ప్రశ్న న్యూస్) తితిదే పాలక మండలి సభ్యురాలు సుధా నారాయణమూర్తి దంపతులు శ్రీవారికి భారీ విరాళం సమర్పించారు. శ్రీవారికి అభిషేకాలు నిర్వహించే సమయంలో వినియోగించేందుకు బంగారు శంఖం సమర్పించారు.ఆదివారం శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఆలయ ఈఓ ధర్మారెడ్డికి బంగారు శంఖం అందజేశారు. దాదాపు రెండు కేజీల బంగారంతో తయారు చేయించిన శంఖం విలువ కోటిరూపాయలు ఉంటుందని సమాచారం.

# నయాగారా బోగత జలపాతానికి పర్యాటకుల సందడి

**- నయాగారా బొగత అందాలుచూడతరమా**

**- ఆహ్లాదకరమైన వాతావరణంలో పర్యటకుల హడావుడి**



**వాజేడు (ప్రశ్న న్యూస్)** వాజేడు మండలం పరిధిలోని చీకుపల్లి గ్రామంలో నయాగారా బొగత వాటర్ఫాల్ మూడు రాష్ట్రాల పర్యటకులని కనువిందు చేస్తుంది ఎగువన కురుస్తున్న భారీ వర్షాల వలన పచ్చని పకృతి ఒడిలో నుంచి బండరాళ్లను సైతం చీల్చుకుంటూ 50 అడుగుల ఎత్తు నుండి జాలువారుతున్న అలలు ఎగసిపడుతున్నాయి అందాలను చూస్తూ పర్యటకులు ఈత కొలనులో కేరింతలతో ఉత్సాహంగా గడుపుతున్నారు ఎప్పుడు బిజీ గా ఉండే పట్టణ ప్రజలు ఆదివారం సెలవు దినం కావడంతో పెద్దలు పిల్లలు వృద్ధులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పచ్చని పకృతిని వీక్షిస్తూ తమ కెమెరాలో బొగత అందాలని బంధించుకుంటున్నారు. పట్ల జాగ్రత్త వహిస్తున్న ఫారెస్ట్ అధికారులు ఆదివారం సెలవు దినం కావడంతో పెద్ద ఎత్తున పర్యటకులు వస్తున్నారు పర్యాటకులకు ఏర్పాటుచేసిన ఈత కోలనులో మాత్రమే స్నానాలు చేయగలరు ప్రాణం చాలా విలువైనది పది నిమిషాల సంతోషానికి పోయి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని ఫారెస్ట్ అధికారులు పర్యాటకులకు సూచించడం జరిగింది ఫారెస్ట్ అధికారులకు పర్యటకులు సహకరించగలరు



# ప్రపంచం ముంగిట తెలంగాణ శిల్పాలు

**- నేడే మెట్రోపాలిటన్ మ్యూజియంలో ప్రదర్శన**

**- ఆహ్వాన బ్రోచర్ కవర్ పేజీ పై ధూళికట్టలో దొరికిన నాగము చెలింద చిత్రం**

**- తెలంగాణలోని అత్యంత ప్రాచీన చారిత్రక ప్రాంతం ధూళికోట**





**సిరిసిల్ల(ప్రశ్న న్యూస్)** ఘనమైన చరిత్ర కలిగిన ధూళికట్ట బౌద్ధ స్తూపాన్ని అంతర్జాతీయ బౌద్ధ క్షేత్రంగా పర్యాటక కేంద్రంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది.

ధూళికోట అనగా మట్టికోట అని అర్థం. మెగస్తనీస్ పేర్కొన్న ఆంధ్రుల 30 దుర్గాల్లో కోటిలింగాల ఒకటి కాగా, మరొకటి ధూళికట్ట అని తెలుస్తోంది. ఇక్కడ తొలి చారిత్రక యుగపు దిబ్బ 18 హెక్టార్ల స్థలంలో విస్తరించి, భూమి కంటే 6 మీటర్ల ఎత్తులో ఉంది. చుట్టూ 3 నుంచి 5 మీటర్ల ఎత్తున మట్టి ప్రాకారముంది. గోడల చుట్టూ కందకాలున్నాయి.కోటకు నాలుగు దిక్కులా నాలుగు ప్రధాన ద్వారాలున్నాయి. దక్షిణ ద్వారానికిరువైపులా భటుల గదులున్నాయి. ఈ ద్వారానికి ఉత్తరాన కొన్ని రాజభవనాలు, ధాన్యాగారాలు, ఇతర నిర్మాణాలు, బావులు బయటపడ్డాయి. ఈ భవనాల అరుగులను ఇటుకలతో నిర్మించారు. ప్రవేశ ద్వారాల మెట్లనూ ఇటుకలతోనే కట్టారు. కోటిలింగాల తర్వాత తెలంగాణలోని అత్యంత ప్రాచీన చారిత్రక ప్రాంతం ధూళికోట ధూళికట్ట. ఈ స్థావరం ఎలిగేడు మండలంలోని హుస్సేనిమియా వాగు ఒడ్డున ఉంది. ఇది శాతవాహనులు, వారి పూర్వీకుల నాటిది. శాతవాహనుల కాలంలో కోటలను కటకములు అని పిలిచేవారు. ఈ లెక్కన ఇది మొదట ధూళి కటకంగా ఉండి, క్రమంగా ధూళికోట, ధూళికట్టగా మారిందని చరిత్రకారులు నిర్ధారించారు. బౌద్ధంలో ఎంతో ప్రాధాన్యం ఉన్న నాగముచలిందను అందంగా చెక్కిన శిల్పం ఫోటో ఒక్కసారి పరిశీలనగా చూడండి. ప్రస్తుతం పెద్దపెల్లి జిల్లా ధూళికట్టను పురావస్తు శాఖ జరిపిన తవ్వకాలో వెలుగు చూసిన సున్నపురాయి శిల్పం అది. అమెరికాలోని ప్రధాన నగరం న్యూయార్క్ మెట్రోపాలిటన్ మ్యూజియం ముదిరించిన ఆహ్వాన బ్రోచర్ కవర్ పేజీ. న్యూయార్క్ మెట్రోపాలిటన్ మ్యూజియం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏకంగా నాలుగు నెలల పాటు నిర్వహిస్తున్న అంతర్జాతీయ ప్రదర్శనకు సంబంధించిన ఆహ్వాన పత్రిక ముందు పేజీలో 2 వేల ఏళ్ల కింద చెక్కిన ఈ మూడు అడుగుల ఎత్తు ఉన్న శిల్పం ఫోటోను ప్రధాన ఆకర్షణగా ముద్రించింది. రెండో పేజీలో తెలంగాణకే చెందిన మరో శిల్పానికి సంబంధించిన చిత్రాన్ని ముద్రించింది. సూర్యపేట జిల్లా పనిగిరి బౌద్ధ స్తూపం వద్ద లభించిన ద్వారా తోరణంలోని బుద్ధుడి జీవితాన్ని ప్రతిభంభించేలా చెక్కిన భాగానికి సంబంధించిన చిత్రాన్ని ముద్రించింది. ఆహ్వాన బ్రోచర్లను ఆహ్వాన బ్రోచర్లను ప్రపంచవ్యాప్తంగా ఉన్న పుర ప్రముఖులకు పంపారు.

### నేడు ప్రారంభం.. 4 నెలల పాటు ప్రదర్శన..

న్యూయార్క్ మెట్రోపాలిటన్ మ్యూజియంలో నిర్వహించే ప్రదర్శనలు, సింపోజియంలకు ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. ఈ క్రమంలో 'ది ట్రీ అండ్ సర్పెంట్. ఎర్లీ బుద్ధిస్ట్ ఆర్ట్' పేరుతో బుద్ధుడు జీవిత గాధలను ప్రతిబింబించే శిల్పాలతో భారీ అంతర్జాతీయ ప్రదర్శనను ఏర్పాటు చేసింది. ఈనెల 17న ప్రారంభమయ్యే ఈ ప్రదర్శన నవంబర్ 13 వరకు కొనసాగుతుంది. ఈ ప్రదర్శనలకు ప్రపంచవ్యాప్తంగా 140 బౌద్ధ శిల్పాలను ఆ మ్యూజియం ఎంపిక చేసింది. అందులో 93 శిల్పాలు మన దేశం నుంచి వెళ్లాయి. తెలంగాణ నుంచి 8, ఆంధ్రప్రదేశ్ నుంచి 6 శిల్పాలు ఉన్నాయి. దూళికట్ట తబకలో వెలుగు చూసి ప్రస్తుతం కరీంనగర్ మ్యూజియంలో ఉన్న నాగము చలింద శిల్పం చిత్రాన్ని న్యూయార్క్ మ్యూజియం ప్రదర్శన ఆహ్వాన పత్రిక కవర్ పేజీపై ముద్రించినప్పటికీ, శిల్పం మాత్రం న్యూయార్కు వెళ్లలేదు. ఆ ప్రదర్శనకు తెలంగాణ నుంచి తొలత ఎంపిక చేసిన 9 శిల్పాల్లో ఇది కూడా ఉంది. నాగముచలింద శిల్పాన్ని తరలించేందుకు ప్యాకింగ్ చేసే తరుణంలో పరిశీలించగా శిల్పం పై పగుళ్లు కనిపించాయి. దీంతో దాన్ని తరలిస్తే ముక్కలు అయ్యే ప్రమాదం ఉందని భయపడి చివరి నిమిషంలో ఆపేశారు. 8 శిల్పాలని న్యూయార్క్ తరలించారు. ఆ మ్యూజియం నిర్వహకులు భారీ చిత్రాలతో దీని వివరాలను ప్రదర్శనలో ఉంచుతుండటం విశేషమని మాత్రం చెప్పక తప్పదు.1975లో తవ్వకాల్లో మాతృదేవతా విగ్రహం, టెపూరకొట్ట ప్రతిమ, అనేక పంచ్‌మార్‌కడ్ నాణేలు, ఇనుప మొలలు, బాణపు మొనలు, బల్లెపు మొనలు, మృణ్మయ పాత్రలు, రాగి, ఇనుప, దంతపు, టెరక్రొట్ట వస్తువులు, పూసలు, గాజులు, వేలి ఉంగరాలు లభ్యమయ్యాయి.పురావస్తు శాఖ ఆధ్వర్యంలో 1975లో జరిగిన తవ్వకాల్లో అతి ప్రాచీన (హీనాయాన శాఖకు చెందిన) బౌద్ధస్తూపం బయటపడింది. ఇది విదర్భ దక్షిణ కోసల, ఆంధ్రపథం రాజమార్గంపై ఉంది. దూళికట్ట కోటకు ఉత్తరాన కేవలం కిలోమీటరు దూరంలో నేటికీ చెక్కుచెదరకుండా ఉన్న ఈ స్తూప గర్భం 47 శిలాపలకలతో అతికి ఉంది. ఇవి సున్నపురాతి పలకలు. వీటి మీద ఐదు పడగల ముచిలింద నాగు, బోధి వవృక్షం, మహాభినిష్క్రమణ, బుద్ధపాదం చెక్కి ఉన్నాయి. వీటిలో కొన్నింటిని కరీంనగర్ మ్యూజియంలో భద్రపరిచారు. ముచిలింద నాగును కాలచక్ర ఉత్సవాల కోసం అమరావతి తరలించారు.ఈ స్తూపంపై బ్రాహ్మీలిపిలో దాతల పేర్లు చెక్కి ఉన్నాయి.

### కనుమరుగవుతున్న చరిత్ర..

క్రీ.పూ.4వ శతాబ్దం నాటి శాతవాహనుల కట్టడాలకు పరిరక్షణ లేకుండా పోయింది. పురావస్తు అధికారులు పట్టించుకోకపోవడంతో గత కాలపు చిహ్నాలు కాలగర్భంలో కలిసిపోతున్నాయి. ఇప్పటికే ధూళికట్ట బౌద్ధస్తూపం శిథిలావస్థకు చేరుకోగా, పలకలు దొంగల పాలయ్యాయి. పెద్దబొంకూర్ స్థావరం కంప చెట్ల మధ్య కూరుకుపోయింది. చరిత్ర విద్యార్థులు, ఔత్సాహికులు వెళ్లి చూద్దామన్నా కనీస దారి కరువైంది. మోకాళ్ల లోతు నీళ్లలోంచి హుస్సేనిమియా వాగు దాటాల్సి వస్తోంది. వరద వస్తే అంతే సంగతులు!

# సిద్దిపేటలో వైభవంగా బోనాలు..

**- ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి హరీశ్‌రావు**



**సిద్ధిపేట (ప్రశ్న న్యూస్):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా సిద్ధిపేట పట్టణంలో బోనాల పండుగ ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు చెప్పారు. ప్రజలంతా కులమతాలకు అతీతంగా ఎంతో సంతోషంగా ఈ బోనాల పండుగను జరుపుకుంటున్నారని, ఆ అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, ప్రజలంతా సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు మంత్రి పేర్కొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా అమెరికా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, యూరోప్, వివిధ దేశాలలో ఉండే తెలంగాణ ప్రాంత వాసులు ప్రపంచ వ్యాప్తంగా బోనాల పండుగ జరుపుతూ మన ప్రాంత, ప్రజల సంస్కృతి, సంప్రదాయం కాపాడే ప్రయత్నం జరుగుతున్నదని స్పష్టం చేశారు. ఈ మేరకు పట్టణ ఐదవ వార్డులోని శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో జరుగుతున్న బోనాల జాతర ఉత్సవంలో ఆదివారం హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తరతరాలుగా వస్తున్న సంప్రదాయాల్ని కాపాడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఎంత చదివినా, దేశ, విదేశాలకు వెళ్లినా మన ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలను భావితరాలకు అందజేసే విధంగా అందరూ కలిసికట్టుగా ఈ సంప్రదాయాన్నికొసాగించడానికి కృషి చేయాలని కోరారు.

### మృతుల కుటుంబాలకు మంత్రి పరామర్శ

పట్టణంలోని 39వ వార్డు పరిధిలో బీఆర్ఎస్ నాయకులు పైసా రామకృష్ణ తనయుడు ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. ఆదివారం మంత్రి హరీశ్ రావు వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. పట్టణంలోని భారత్ నగర్ లో సత్యసాయి సమితి మెంబర్ చీకోటి విశ్వనాథ్ ఇటీవల మృతి చెందగా మంత్రి వారి కుటుంబాన్ని పరామర్శించారు.

# దక్షిణ కొరియాను అల్లాడిస్తున్న వరదలు..

**- 26 మంది మృతి**

**దక్షిణ కొరియా (ప్రశ్న న్యూస్):** భారీ వర్షాలు, వరదలతో ఉత్తర భారతదేశం అతలాకుతలం అవుతుండగా.. ఇలాంటి భీకర పరిస్థితే దక్షిణ కొరియా కూడా ఎదుర్కొంటోంది. భారీ వర్షాలతో ఆ దేశం అతలాకుతలం అవుతోంది. వరదలు, కొండచరియలు విరిగిపడడంవల్ల 26 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో పదిమంది గల్లంతయ్యారు. మరెంతోమంది క్షతగాత్రులయ్యారు. దక్షిణ కొరియాలోని దక్షిణ ప్రాంతంలో నష్టం ఎక్కువగా సంభవించినట్టు ప్రభుత్వం తెలిపింది. ఈ నెల 9 నుంచి దేశంలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. 5,570 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించగా 25,470 ఇళ్లు చాలా రోజులుగా అంధకారంలో మునిగిపోయాయి. 4,200 మంది పునరావాస శిబిరాల్లో గడుపుతున్నారు. 20 విమాన సర్వీసులు రద్దు కాగా, బుల్లెట్ రైళ్లు సహా పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. భారీ వర్షాల కారణంగా 200 రోడ్లను మూసివేశారు. దేశంలోని కొన్ని ప్రాంతాల్లో నేడు కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ దేశ వాతావరణశాఖ తెలిపింది. జులై 9న ఒక్క రోజే చెయోంగ్యాంగ్‌లోని గోంగ్జులో ఏకంగా 600 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588